డబుల్ ఎండెడ్ స్పానర్లు
(జాయింట్లు స్టీలు)
ఆరేసి క్లిప్పులు, రెండు 5/16"నుండి 1"వరకు
(అమెరికన్ సైజులు)
చిల్లర ధర బాక్సుకు రూ 7.8-0.
వ్యాపార వివరములకు ప్రతివారికి
వ్రాయగోరెదము.
సింప్సన్ అండ్ కో, లిమిటెడ్.,
203, మౌంటు రోడ్డు, మదరాసు.

ఆంధ్రపత్రిక.

316439

The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32. SATURDAY. 10th November, 1945. No. 184. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao

ఎలెక్ట్రో ప్లేటింగులు
మేలురకము నికెల్, రాగి, తగరం
యెలెక్ట్రోప్లేటింగులకు దయచేసి ఒకసారి
మద్రాసు, 84, సిడెన్ హామ్సురోడునం
దలి "మయూ యిండస్ట్రీస్" వారివద్ద
కొని వాడి చూడండి. ఏజెంట్లు:—
ఇండస్ట్రీస్ & ట్రేడ్సుకార్పొరేషన్
109, మింట్ స్ట్రీట్, మదరాసు.

బటేవియాలో తిరిగి యుద్ధప్రజ్వలన

మధ్య జావా నగరాలపై జాతీయవాదుల విజృంభణ

సురాబాయా గవర్నర్‌కు బ్రిటిష్‌సేనాని అంత్య సందేశం

బటేవియా, నవంబరు 8: జావా పరిస్థితి తిరిగి భగ్గున ప్రజ్వలించి ఏవైనా కొత్త సంఘర్షణ ఏర్పడే పక్షంలో దాన్ని ఎదుర్కొనడానికి మిత్రరాజ్యటాంకు దళాలు సమాయత్తమై వున్నవనీ, మధ్య జావాలోని నగరాలపైకి ఇండోనీసియన్ బలాలు అన్ని వైపులనుంచీ దూకుతున్నవనీ రాయిటరు ప్రత్యేకవిలేఖరి రాజామణి వ్రాస్తున్నాడు. జావా పరిస్థితి మొత్తంమీద నివురు కప్పిననిప్పుమాదిరిగా పైకిమాత్రం శాంతంగానే కనిపిస్తున్నదని కూడా ఇతను తెలియ జేస్తున్నాడు.

అతివాద వర్గాలకు చెందిన ఇండోనీసియనులు మధ్య జావా నుంచి తూర్పు, పశ్చిమ దిశలకు విస్తరిస్తున్నారని కూడా మొదట వచ్చిన వార్తలు కొన్ని తెలియ జేస్తున్నది. ఏది ఎలాగైనప్పటికీ మధ్య జావానుంచి వార్తలు అట్టే రావడంలేదనే చెప్పవలసివుంది.

బాండుంగ్‌లో యుద్ధానికిపూర్వం ఏర్పాటుచేసిన మిలిటరీ కేంద్రంనుంచివచ్చిన ఒక వార్త ఇండోనీసియులు ఐదు దళాలకు తక్కువకాకుండా కొత్తగా నిర్మిస్తున్నట్లు తెలుపుతున్నది. మిత్రరాజ్యాల అనుమతితో ఇండోనీసియన్ రిపబ్లికన్ ప్రభుత్వం ఒకలక్షమంది శాంతిరక్షకభటులను ఏర్పాటుచేయ బోతున్నట్లు కూడా ఒకవార్తవచ్చింది. ఆ ఐదుదళాల వారు శాంతిరక్షక భటులు అవునో కాదో వివరంగా తెలియడంలేదు.

ఆయుధాలు వున్నవారూ, లేనివారు అనేకమంది జాతీయవారులు జోగ్‌జగర్తా సెమరాంగ్, మాగిలాంగ్ పట్టణాలదిశగా తరలిపోతున్నారు. వీరందరూ ఆవేశభరితులైన అతివాదులూ కావచ్చు, శాంతిప్రియులైన గ్రామీయులూ కావచ్చు. జోగ్‌జగర్తాలో, జరగబోతున్న ఇస్లామీ సమావేశానికో, లేక అఖిల జావా గ్రేట్ యూనియన్ కాంగ్రెసుసభకో, యువజన మహాసభకో వీరందరు హాజరు కాబోతూండవచ్చును.

ఇండోనీసియను రిపబ్లికను ప్రభుత్వ అధ్యక్షుడు డాక్టరు సోకర్నో కూడా ఈ సమావేశాలకు హాజరు కాబోతున్నట్లు ఈ రోజు ప్రకటితమైంది. ఈ సమావేశాలు చాలా జయప్రదముగా సాగించడానికి ఏర్పాట్లు జరిగినవి సుమత్రా మొదలైన మిగతా ఈస్టుఇండీసుద్వీపుల నుంచి కూడా ప్రతినిధులు వచ్చివున్నారు.

ఇండోనీసియా జాతీయోద్యమ పరిస్థితిని గురించి యువజన మహాసభలో చర్చించబోతున్నారు.

డా॥ సోకర్నో తనమెట మిత్రరాజ్య పత్రికా విలేఖరులనుకూడా ఈ సభలకు తీసుకుపోతున్నాడు.

తమ జాతీయోద్యమానికి జోగ్ జగర్తా వైజ్ఞానిక కేంద్రమని ఇండోనీసియనుల అభిప్రాయం.

అతివాదులను త్వరగా అదుపులోవుంచి ఇప్పటికీ వారి ఆధీనంలో ఉన్న ప్రాంతాలలో శాంతిభద్రతలను స్థాపిస్తేగాని లాభంలేదని రిపబ్లికన్ నాయకులకు తెలిసిన విషయమే. డచ్చివారు తాము అనుసరించదలచిన విధానాన్ని ప్రకటించారు. ఈ ప్రకటనవల్ల పరిస్థితి ఎంతవరకు శాంతించేదీ ఇప్పటప్పుడే చెప్పలేము.

కొంతకాలంపాటు మిత్రరాజ్య యాజమాన్యానవుండి తర్వాత తమ సంపూర్ణాధికారాన్ని స్థాపించుకోవడం రిపబ్లికన్ నాయకులకు సమ్మతమే అయినట్లు ఒక రిపబ్లికన్ ఉన్నతోద్యోగిద్వారా తెలుస్తున్నది.

గత కొన్ని రోజులలో జావా పరిస్థితి శాంతించినట్లు పైకి కనబడినప్పటికీ, బటేవియాలో ప్రతి రాత్రి కాల్పులు, లూటీలు జరుగుతూనే వున్నవి.

ఆగ్నేయ బటేవియాలోని క్రమత్ సవా అనే ప్రాంతంలో మిత్రరాజ్య టాంకులు సమాయత్తపడి వున్నవి. ఇక్కడే పంజాబీ సైనికులు 500 మంది ఇండోనీసియనులను ఎదుర్కొంటున్నారు. ఈ సంఘర్షణలో ఇద్దరు భారతీయ సైనికులు గాయపడ్డారనీ 13 మంది ఇండోనీసియనులు హతులైనారనీ తెలుస్తున్నది. పాటియాలా ప్రథమదళం క్రమత్‌కు ఉత్తరంగా మ్యాగ్లా వరోధాలను ఏర్పాటు చేసి, ఇండోనీసియనులు ముందుకు రాకుండా చేస్తున్నారు.

భారతీయ రేవు మీదుగా వస్తున్న డచ్చివారి నౌకలలో ఫిరంగులు మందుగుండు సామాగ్రి లేదని ఒక డచ్చి అధికారి తెలుపుతున్నాడు.

2-వ పేజీ చూడుడు

నేషనల్ ప్లానింగ్ కమిటీ సమావేశం

ప్రభుత్వ ప్రతినిధి హాజరు: సహాయ వైఖరి

ఉపసంఘ నివేదికపై ఆలోచన

బొంబాయి, నవంబరు 8: నేషనల్ ప్లానింగ్ కమిటీ నేడు కమిటీ చైర్మన్ పండిత జవాహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన సమావేశమైంది. రేపు, ఎల్లుండి కూడా సమావేశమౌతుంది. భారత ప్రభుత్వపు ఎకనమిక్ అడ్వైజర్ ప్రొఫెసరు సి. లూస్. వకీలు ప్రభుత్వము సమర్పణ సమావేశానికి వచ్చారు. మొత్తం 17 మంది సభ్యులు హాజరైనారు. కమిటీ పనికి ఉపయోగించే రిపోర్టులు, పోగట్టా వగైరా అందచేయడానికి భారత ప్రభుత్వమువారు అంగీకరించారని నేటి సమావేశానంతరం పండిత నెహ్రూ విజ్ఞప్తిచేశారు. యుద్ధకాల పరిణామాలు, ప్లానింగు లక్ష్యాలు పరిశీలించడానికై సెప్టెంబరు మాసంలో నియమించబడిన ఉపసంఘమువారి నివేదికను కమిటీవారు ఆలోచించారు. సంపూర్ణంగా అందరికీ పని కల్పించడము, సుఖభద్రతకు స్కీము పన్నడం-అనేవి జాతీయ ప్రణాళికకు లక్ష్యాలుగా ఉండవలెనని ఉపసంఘంవారు నిర్దేశించారు. స్టర్లింగ్ నిలవలు, విదేశాల పెట్టుబడులు, పైరసీలు వగైరా విషయాలు వెంటనే ఆలోచించాలని తెలుపుతూ కనీసపు మజూరీలు, ధరలు నిర్ణయించడము, ఆర్థిక విషయాలలో అంతర్జాతీయ సహకారం కావాలవడము, పరిశ్రమలు ప్రభుత్వ పరం కావడము, శాస్త్రీయ పరిశోధన ముఖ్యమైన తోడవడము అనే వి యుద్ధకాల పరిణామాలని ఉపసంఘంవారు నివేదించారు. సాకల్యంగా చక్కని ప్రణాళిక రచించడమన్నది అవసర మని పించినా దేశంలో పెచ్చుపెరుగుతున్న నిరుద్యోగ నివారణకై విశదమైన ప్రణాళికనువ్యావసాయికవారిగ్రామీకఉత్పత్తికి లగించి మంచు రచించటం మంచిదనిన్నీ ఉపసంఘంవారు నివేదించారు. నివేదికను రేపటి సమావేశంలో కూడా పరిశీలిస్తారు.

పాకిస్థాన్ స్వరూప స్వభావాలు

లీగ్ అధ్యక్షులు జిన్నాగారి వివరణ

బొంబాయి నవంబరు 8: ముస్లింలీగు అధ్యక్షుడు యం. ఏ. జిన్నాగారు నేడు ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ప్రశ్నలకు మాజువాణీగా జవాబుచెప్పుతూ స్వతంత్రమూ సర్వాధికారమూ అయిన పాకిస్థానమును గురించి వివరముగా ఇలా వర్ణన చేశారు. తాను ముస్లింలీగు అధ్యక్షుడుగాను వ్యక్తిగా ప్రముఖుడుగాను మాట్లాడుతున్నాను, పాకిస్థాన శాసనసభలకు, రాజ్యాంగరచనా సభలకుబదులు చెప్పదలచుకోలేదని జిన్నాగారన్నారు. ఆయన తెలిపిన అంశాలు ఇవి.

పాకిస్థానం రెండుఖండాలుగా ఉంటుంది. భారతదేశపు వాయవ్యమూలనున్న బెలూచిస్థానం, సరిహద్దు రాష్ట్రం, పంజాబు, సింధు రాష్ట్రాలు చేరిన ఖండం ఒకటి; తూర్పున సంపన్నమూ, పారిశ్రామికమూ; రేవు నగరమూ అయిన కలకత్తా సహితంగా వంగరాష్ట్రమూ, అస్సాం రాష్ట్రమూ చేరిన ఖండం ఒకటి. వీటికి నాదనంలోని రాష్ట్రాలకు స్వాధికారంఉంటుంది. రాజకీయంగా పాకిస్థానం ప్రజాస్వామికమౌతుంది. పెద్ద పరిశ్రమలు, ప్రజోపయోగపుద్యోగాలు సంఘపరంకాగలవిధిన్నాగారిఆశ. వైద్యక సంపత్తినిబట్టి, జనాభానుబట్టి పాకిస్థానం రెండు ఖండాలుగా ఉన్నా ఆర్థికంగా ప్రపంచంలో గొప్పశక్తివంతమైన రాజ్యం కాగలుగుతుంది. పాకిస్థానంలో పదికోట్ల జనాభా ఉంటుంది. మూడున్నరకోట్ల ప్రజలతో ఇంగ్లండు మహారాజ్యం అయింది. పాకిస్థాన్ కూడా ఆర్థికంగా మహారాజ్యాలలో ఒకటి అవుతుంది. పాకిస్థాన్ రాష్ట్రాలను జాతిగా పెంపొందించే సమిష్టిగు ముస్లిం లీగ్ కమిటీ ఒకటి ఇప్పటికే పనిచేస్తున్నది. పాకిస్థాన్‌లోగల ఇనుము, పెట్రోలియం, గంధకం, [illegible] ఖనిజవిధుల నింకా [illegible] కోలేదు. [illegible] జల విద్యుచ్ఛక్తి వారగల ఒకటి పెరగుతున్నాయి. అది ప్రపంచంలోని గొప్పవాటిలోకి జమవస్తుంది. న్యాయపైన సమ్మతుల విధింపువల్ల మంచి ప్రభుత్వానికి ఆధారమైన పునాదా వస్తుంది. పాకిస్థానం ముస్లిం రాజ్యంగా ఉంటుంది. హిందువులకుగాని మరెవరికిగానీ సాంఘికంగా ఆటంకాలు ఏమీ ఉండవు. పాకిస్థాన్‌లో ప్రతిపక్షం ఉండదు. హిందూ అల్పవర్గాలు తమ హక్కులకు రక్షణ కలుగుతుందని నమ్మి ఉండవచ్చును. అల్పవర్గాలకు భద్రమనిపించకుండా యేనాగరిక ప్రభుత్వమూ నడవదు. అల్పవర్గాలవారికి ప్రభుత్వంలో తమకూ స్థానముందనిపించాలి. అంటే వారికి తగిన ప్రాతినిధ్యం ఉండాలి. ఇది పాకిస్థానంలో లభిస్తుంది. పాకిస్థాన్ రాష్ట్రాలు స్వాయత్తమే అయినా ధన, రక్షణాది ప్రధాన విషయాలు కేంద్రప్రభుత్వ పరంగా ఉంటవి. బ్రిటిషు కామన్వెల్తులోని జాతులకన్న పాకిస్థాన్ రాష్ట్రాలకు అనుబంధ ఎక్కువగా ఉంటుంది. భారత సైన్యంలో సగపడ అంగబలం పంజాబుది అనిన్ని అందులోను విశేషించి ముస్లిములది అనిన్నీ మరువరాదు అని జిన్నాగారు హెచ్చరించారు.

ఈ ఎన్నికల్లో ముస్లింజన బాహుళ్యానికి ముస్లింలీగే ప్రతినిధి అని తేలితే కొత్త దేశస్థాపనకూ రాజ్యాంగ రచనానంతర నిర్మాణానికీ ముందేమిచేస్తారని ప్రశ్నించగా అదంతా బ్రిటిషు ప్రభుత్వపు పోకడనుబట్టి కాంగ్రెసు వైఖరినిబట్టి ఉంటుందని జిన్నాగారన్నారు.

కాంగ్రెస్‌కు జిన్నాగారిసవాల్

బొంబాయి, నవంబరు 8: ముస్లింలీగు భారతముస్లిములు యావన్మందికీ ప్రతినిధియైనట్లుగా తాను ఎన్నడున్నూ చెప్పలేదని ఆలిండియా ముస్లింలీగు అధ్యక్షుడు యం. ఏ. జిన్నాగారు నేడుక్కడ ముస్లిములసభలో ఉపన్యసిస్తూ చెప్పాడు. ఏ రాజకీయ పార్టీగాని దేశంలోని సమస్తమైన ప్రజలకు ప్రతినిధి సంస్థగా ఉన్నదనటం పేలవమని చెబుతూ భారత ముస్లిములలో విశేషమైన మెజారిటీ తనకు కట్టదనిన్నీ, అలాకాదనటానికి కాంగ్రెసును సవాలు చేస్తున్నాననిన్నీ అన్నారు.

నెహ్రూకు అనుమతి నిరాకరణ

లండన్ భారతీయుల సంచలనం

[యునైటెడ్ ప్రెస్]

లండన్, నవంబరు 8: పండిట్ నెహ్రూ జావా వెళ్లడానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించిన దనేవార్త లండన్ భారతీయ వర్గాలలో తీవ్ర సంచలనాన్ని కలిగించింది.

స్వరాజ్యభవన కార్యదర్శి కె. ఐ. మొహియుద్దీన్, భారతీయ సేనలకు ఇండోనీసీ యులపై ప్రయోగిస్తున్నందుకు ఆక్షేపణ తెలియజేయడానికి గాను రేపు ఆదివారంనాడు సమావేశం జరపబోతున్నాడు. భారత జాతీయ సైన్యోద్యోగులను తక్షణమే విడుదల చేయాలని కూడా ఈ సభలో తీర్మానిస్తారు. మొహియుద్దీన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరికి ఇలా తెలియజేశాడు. "పండిట్ నెహ్రూకు అనుమతి ఇవ్వకపోవడం దాస్యంలో భారతీయులపరిస్థితిఎంత దౌర్భాగ్యంగావున్నదీ చెప్పడానికి మరొక నిదర్శనం. ప్రముఖ భారతీయ నాయకులే యథేచ్ఛగా సంచరించడానికి వీల్లేకపోతున్నది. ఆదివారం నాడు సమావేశం పూర్తిఅయినతర్వాత ప్రధాని అట్లీవద్దకు, ఇండియా మంత్రి పెథిక్‌లారెన్సువద్దకూ ఒక రాయబార వర్గంవెళ్లి ఈసమస్యనుగురించి చర్చిస్తుంది. నెహ్రూకు అనుమతి నిరాకరణ విషయమై కామన్సుసభలో కొందరు కార్మికసభ్యులు ప్రశ్నించవచ్చు.

జనరలిస్సిమో స్టాలిన్ అనారోగ్యం

మాస్కోలో ఉన్నమాలటాఫ్‌కు 'అర్జంటు' కబురు

మాస్కో, నవంబరు 8: రష్యాలో జరిగియుండిన విప్లవము యొక్క వార్షికోత్సవము నిన్న జరిగింది. ఈ ఉత్సవ సందర్భమునకు స్టాలిను మాస్కోనగరానికి రాలేదు. కాని రష్యా దక్షిణప్రాంతములో నల్లసముద్ర తీరమునవున్న సోచీ అనే పట్టణములో విశ్రాంతి గైకొనుచున్నాడు. స్టాలిను విధి విరామం లేకుండా కష్టపడి చేసేమనిషి ఇటీవల చాలా శ్రమపడియుండుటవల్ల విశ్రాంతి గైకొనుట చాలా అవసరమని రష్యను ప్రజలందరూ గ్రహింప గల్గుచున్నారు రష్యాలోని ప్రభుత్వోద్యోగులు సంవత్సరాని కొకమాసం సెలవుతీసికొనవచ్చును. కనుక స్టాలిను ఇంకొకమాసంకూడా విశ్రాంతి గైకొనినట్లయితే అందులో వింతఏమీన్నీ లేదను చున్నారు. కాని మాస్కోలో జరిగిన ఉత్సవములకు స్టాలిను హాజరుకాలేదనే విషయమై యితర దేశాలలో ఆశ్చర్య మెందుకు కలిగినదో రష్యనులకు బోధపడలేదు.

స్టాలిను ఆరోగ్యస్థితి

స్టాలినుకు ఆరోగ్యస్థితి బాగా లేదనిన్నీ సోచీ సమీపంలో ఉన్న గాగ్రిలో ఒక చికిత్సాక్రమంలో స్టాలిను ఉన్నాడనిన్నీ మాస్కో విలేఖరిద్వారా ఒక వార్త తెలిసినదని ఫ్రాన్సులోని ప్యారిసు నగరంలోని ఒక వార్తా సంఘం ప్రకటించింది. ఆయన ఆరోగ్యస్థితి మరింత నీరసించుటవల్ల 7 గురు డాక్టర్లు జపూరుగా సోచీకి అక్టోబరు 28 నేదిని పిలిపించబడిరి.

గుండె జబ్బుస్థితిలో నున్నాడని నవంబరు4 తేదీని మొలటోవుకు తెలిసినవార్త యొకటి వచ్చినదట. గుండె జబ్బుస్థితిలో నుండుటవల్ల మాస్కోకు ప్రయాణంచేయరాదని డాక్టర్లు స్టాలినుకు సలహా యిచ్చిరట.

స్టాలిను కుమార్తె మాస్కోలో చదువుకొనుచున్నది. ఈవార్త తెలియగానే ఆమె తండ్రిని చూచుటకై వెళ్లినది. ప్రత్యేక ప్రతినిధులైన డాక్టర్లు ఆయనవద్ద ఉండి చికిత్సచేస్తున్నారని ఫ్రెంచి వార్తా సంఘం ప్రకటించింది.

ట్రూమను సందేశం

రష్యను విప్లవ వార్షికోత్సవ దినమున, సోవియటు ప్రభుత్వపు ప్రెసిడెంటగు అయివినోవిచ్ కాలినిన్ గారికి అమెరికా ప్రెసిడెంటు ట్రూమను గారు యీ క్రింది సందేశమును పంపిరి.

గత 4 సం॥ల నుండియు అమెరికా యున్నూ, రష్యాయున్నూ ఏ విధముగా ఏకీభవించి పరస్పర మైత్రితో వ్యవహరించియుండెనో అట్టి మైత్రితోనే ఇకముందు కూడా వ్యవహరించినట్లయితే, స్థిరమైన శాంతి లోకానికి ఏర్పడగలదు. లోకములోని ప్రజాసామాన్యము ఉచ్చదశలోనికి రాగలదు.

అడ్వయిజరు సంచారం

శ్రీ సర్ ఎస్. వి. రామమూర్తిగారు, అడ్వయిజరు, తుపాను నష్టప్రాంతాలు చూచుటకు 13 వ తేదీ ఉదయం ప్యాసింజరులో పయలుదేరి 14 సామర్లకోట, 15 ఏలూరు, 16 బెజవాడ, 17 భద్రాచలం, 18 బెజవాడ, 19, 20, 21 హైదరాబాదు, 22 తెనాలి, సంచారంచేసి, 24 తేదీ తిరిగి మదరాసు రానున్నారు.

టర్కీ-రష్యా సంబంధాల భవిష్యత్తు

కాలదోషం పట్టిన తాటస్థ్యపు ఒడంబడిక: డార్డినెల్స్ హోదా గురించి ఊహాగానం

లండన్, నవంబరు 8: రాయిటర్ రాజకీయ విలేఖరి నిల్వియన్ మాంజియో ఇలా వ్రాస్తున్నాడు: 20 ఏళ్ల క్రితం టర్కీ రష్యాలు చేసుకొన్న తాటస్థ్యపు సంధికి నిన్నటితో నియమితకాలం చెల్లిపోయింది. ఈ సంవత్సరం మార్చి 25-వ తారీఖువరకే రష్యా ఈ సంధిని తీవ్రంగా అధిక్షేపించియున్నది.

తిరిగి ఈ రెండురాజ్యాల మధ్య కొత్త సంధి ఏదీ జరగనందున, రష్యా టర్కీ సంబంధాల విషయమున్నూ, డార్డినెల్సు అంతర్జాతీయ హోదా విషయమున్నూ, కావలసినంత ఊహాగానం జరుగుతోంది.

ఆధునిక పరిస్థితులకు పురస్కరించుకొని పాత సంధిని సవరించి కొత్త సంధిని వ్రాసుకోడానికై అంకారాలో రష్యా రాయబారిగా ఉంటున్న వినాగ్రడేవ్ జూన్‌లో కొన్ని ప్రతిపాదనలు చేశాడు. రష్యాకు డార్డినెల్సు జలసంధి యాజమాన్యంలో ప్రత్యేకాధికార పదవి ఇవ్వవలెననీ, 1921 లో రష్యా టర్కీకిచ్చిన కార్స్, ఆర్డహాన్ జిల్లాలను తిరిగి రష్యా కిచ్చివేయవలసినదనీ వినాగ్రడేవ్ మరతులు విధించాడట.

కాని ఈ మరతుల కంగీకరించమని టర్కీ విశదపరచింది. నాటినుంచి నేటివరకు టర్కీ రష్యాల సంధి విషయంలో పురోగమన మేమీ జరగలేదు.

1936 జులై 20 వ తారీఖున డార్డినెల్సు హోదా విషయమై మాంత్రేలో అంతర్జాతీయ ఒప్పందం జరిగింది. పాట్సడామ్ సమావేశంలో, ఈ పాతసంధిని సవరించే విషయమై తమతమ అభిప్రాయములను మూడు అగ్రరాజ్యాలు విడివిడిగా టర్కీకి తెలియజేయవలెనని అనుకున్నారు. ఇంతవరకు ఒక్క ఎమెరికామాత్రమే టర్కీప్రభుత్వానికి గత వారాంతాన తన అభిప్రాయం తెలియజేసింది; కాని అది ఇంకా ప్రకటన కాలేదు. డార్డినెల్సు అంతర్జాతీయ యాజమాన్యంలో ఉండకంటే టర్కీ ఏకచ్ఛత్రాధిపత్యంలోనే ఉండడం మేలని ఎమెరికా భావిస్తున్నట్లుగా కొన్నివార్తలు వచ్చినై. అంతర్జాతీయచర్చలు జరిపి డార్డినెల్సు భవిష్యత్తుహోదా నిర్ణయించవలసి ఉంటుందని బ్రిటిషువారు తలపోస్తున్నారు. టర్కీతన ఏకచ్ఛత్రాధిపత్యానికి అంగీకరించనిదే మాంత్రే ఒప్పందం సవరించడానికి వీల్లేదని టర్కీ పలుమార్లునొక్కి చెప్పింది.

టర్కీ రష్యా బాంధవ్యాలలో డార్డినెల్సు సమస్య కీలకస్థాన మాక్రమించడంచేత, టర్కీ-రష్యా తాటస్థ్యపు ఒప్పందం నిన్నటితో అంతరించినప్పటికిని తక్షణ పర్యవసానమేదీ కలగడానికి అవకాశాలు లేవు.

స్టాలిన్‌నుంచి చాంగ్‌కై షేక్‌కు సందేశం

మాస్కో, నవంబరు 8: జనరలిస్సిమో స్టాలిన్ ఈ వారం ప్రారంభంలో జనరలిస్సిమో చాంగ్‌కై షేక్‌కు ఏదో చాలా ముఖ్యమైన విషయం గూర్చి వ్యక్తిగత సందేశం పంపాడని ఒక వార్త వచ్చింది. ఈ వార్తను చైనా వర్గాలు కూడా ధ్రువపరుస్తున్నయ్.

చైనాపట్ల ఎమెరికా వైఖరి

వాషింగ్టన్, నవంబరు 8: చైనానుంచి ఎమెరికా తననావికదళాలను ఉపసంహరించుకుంటుందని ఆని ఎమెరికా కార్యదర్శి జేమ్స్ బైరన్స్ ప్రకటించియున్నాడు. చైనా యెడ ఎమెరికా అవలంబిస్తున్న విధానంలో దీనివల్ల మార్పేమీరాలేదని అధికారులు నేడు విశదీకరించారు.

జనరలిస్సిమో చాంగ్‌కై షేక్‌కు ఎమెరికా సాయితో ఇవ్వడంమానివేయలేదనీ, ఉత్తరచైనా నగరాలను చుంకింగ్ సేనల కప్పగించడమే బైరన్సు చేసిన ప్రకటనకు తాత్పర్యమనీ అధికారులు తెలియపరచారు.

స్టేట్ శాఖ ప్రెస్ అధికారి ఒకడు ఇలా చెప్పాడు:—

అమెరికావారు 3 చైనా దళాలను అయుధాలిచ్చి వారికి తగిన శిక్షణ ఇస్తామని చెప్పియున్నారు. జపానుతో యుద్ధం ముగిసేటప్పటికి 20 దళాలకు శిక్షణ పూర్తిఅయింది. వెనక ఒప్పుకొన్న ప్రకారం, ఇప్పుడు మిగతా 19 దళాలకు కూడా ట్రెయినింగ్ ఇచ్చి ఆయుధాలిస్తాము.

అట్లీ - ట్రూమను సమావేశం

స్టాలిన్ వర్తకమును చర్చిస్తారు

వాషింగటను, నవంబరు 9: బ్రిటిషు ప్రధానియగు అట్లీ రేపు శనివారంసాయంకాలము (అమెరికనుటైము ప్రకారంగా) 4-30 గంటలకు అమెరికాలోని వాషింగటను నగరములోని నేవనలు విమానాశ్రయంలో దిగును. విమానం దిగినవెంటనే వారు అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమనుగారివద్దకు వెళ్లి చర్చించవలసిన వ్యవహారములను చర్చించుట ప్రారంభిస్తారు. గురువారం నాటివరకు ప్రతిరోజూ యీ చర్చలు జరుగుచునే యుండును ప్రస్తుతపు ఏర్పాటులనుబట్టి గురువారంరాత్రి తిరిగి అట్లీగారు అమెరికానుంచి బయలుదేరి యింగ్లండుకు వస్తారు.

అమెరికాప్రభుత్వానికి ఇంగ్లండు ప్రభుత్వానికి సంబంధించిన పరస్పర వ్యవహారాలన్నీ మాట్లాడుకుంటారు.

అమెరికా శాసనసభల జాయింటుసమావేశ మొకటి జరుపబడును. ఆ జాయింటు సమావేశంలో అట్లీగారు ఉపన్యసించి బ్రిటిషువ్యవహారధోరణినివివరించిచెప్పగలరు.

అటంబాంబు రహస్యమును అయిదు పెద్ద మిత్రరాజ్యాలకు తెలియపరచవలెనా? కూడదా? అనే విషయమై చర్చజరుగును. కెనడా ప్రధానమంత్రియగు మెకంజీకింగుగారుకూడా యీ చర్చలో పాల్గొనెదరు. అట్లీ, ట్రూమను, కింగుగార్లు యీ విషయమై చర్చించెదరనియు సమానాంగీకారము ఏర్పడగలదనియు ఊహింపబడుచున్నది. అటంబాంబు రహస్యమును ఒక అంతర్జాతీయాధికార కూటమునకు నివేదింపబడుటకు అంగీకరింప బడవచ్చును. దానిని ప్రయోగింపకూడదనే నిషేధ నిబంధన కూడా అంతర్జాతీయ ప్రమాణముగా నిర్ణయింపబడును. అట్లీగారు, మెకంజీకింగుగారు అట్టి ప్రమాణపత్రముల ముసాయిదాలను తయారుచేశారు. కాని, అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమనుగారు తమ యిష్టానుసారంగా వ్యవహరించుటకు వీలులేకుండా అమెరికా సైనికశాఖవారి ఒత్తిడియున్నూ అమెరికా శాసనసభ్యుల ఒత్తిడియున్నూ కొంత వారిమీద ఉన్నది. పైకెప్పిన ముసాయిదాలకు కొలది మార్పులు చేసి ట్రూమనుగారు కూడా అంగీకరించవచ్చును.

మనోజ్ఞమైన ముఖలావణ్యమును మీ రేల పొందగూడదు!

మీరు యీసూత్రమును, అనగా ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సు పుచ్చుకొనవలె ననునది ఆచరించినచో—శరీరారోగ్యమువలన శరీరమునకు అందముకల్గి మీ చర్మము మనోజ్ఞముగా నుండును.

బైల్ బీన్సు రక్తములోని కల్మషములను తీసివేసి, రక్తమును వృద్ధిపరచి రక్తనాళములను పోషించి ఇతరలోపములు మొదలగువాటిని పోగొట్టును. మీరు అందమయిన శరీరము కావలెనని యున్న నేటి రాత్రినుండియే బైల్ బీన్సు సేవించుడు.

ప్రతిదినము 10,00,000కు పైగా బైల్ బీన్సు అమ్మబడుచున్నవి. మందుల వర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు. కొత్తస్టాకులు వచ్చినవి.

లోకల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:—బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, అందమును కల్గజేయును.

BILE BEANS

బైల్ బీన్సు మిమ్ములను ఎక్కువ అందపరచును.

WANTED

AGENTS FOR SELLING Oil Ghanis on Commission basis in Madras Presidency. Please communicate at once with Jas. Alexander & Co. Ltd., 15, Watgunge Street, Kidderpore P. O., Calcutta, stating terms etc.

కావలెను

ఆంధ్రజిల్లాలలో మా కంపెనీ నిప్పు పెట్టెలనువిక్రయించుటకు ప్రతినిధులు కావలెను. వెంటనే ఇంగ్లీషులో వ్రాసికొనుడు. Sales Manager, Standard Match Industries Ltd., 378, Hundred Feet Road, Mysore City.

వేలము నోటీసు

ఫారెస్టు డిపార్టుమెంటు, బస్తర్ స్టేటు

బస్తర్ స్టేటులోని భోపాలపట్టణం జమీందారీ మరి యితర జమీందారీల లోనియు, వివిధ రేంజీలలోనియు, సేకు వగైరా చెట్లు, పూలు, డిపార్టుమెంటు ద్వారా పని చేయించబడిన కలపయున్ను, బస్తర్ స్టేటులోని ఘంటగ్రామము లో 23-11-45, 24-11-45-వ తారీఖులందు పగలు ఒంటి గంటకు యేలము వేయబడును. ఈ విషయమై వివరములు కావలసి యున్నచో, క్రింది యడ్రసువారికి వ్రాసిన తెలియగలవు.

చీఫ్ ఫారెస్టు ఆఫీసరు,
బస్తర్ స్టేటు, (పోస్టు) జగ్దల్‌పూర్.

వేలం నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లి గూడెంలోని శ్రీ సీతారామాంజనేయ రైసుమిల్లు అద్దెకు కంట్రాక్టుచేసి అందులో ఆయిలు(క్రొత్తడిస్ పా(బొంబాయి)గానుగలు బిగించియున్నాము. మరియొక క్రొత్తగానుగ స్పేరుసామాన్లు గలవు. గానుగలు ఎనిమిది రోజులుమాత్రమే వర్కు చేయబడినవి. మిల్లు క్రొత్తగా రెండుసంవత్సరములలోపునే కట్టబడి 39 హార్సుపవరు సెల్ఫు స్టార్టింగు క్రాస్లీ యింజనుతో అమర్చబడి చాలా మంచి స్థితిలో నున్నది. ఏలూరు - నిడదవోలు కాలువకున్నూ స్టేషనుకున్నూ సమీపములో వున్నది. సదరు మిల్లువద్ద ఈక్రింద తెలుపబడ్డ రెండు విషయములకై బహిరంగపు వేలముపాట 14-11-1945 తేదీ సాయంత్రం 4 గంటలనుంచి జరుగును.

1. 16-11-45 నుంచి 16-5-1947 వరకు గల 18 మాసములకుపైన ఉదహరించిన గానుగలు లేకుండా రైసుమిల్లుకు అద్దెకున్నూ,

2. ఆరు దినాగానుగలు స్పేరు సామానులు ప్రత్యేకముగా అమ్మకమునకున్నూ,

వేలం జరుగును. పై రెండుపాటలలోను ఒకే పాటదారు చివరిపాటదారైనయెడల సదరు గానుగలు వెంటనే ఆడుకొనుటకు అన్ని ఫిటింగులు జరిగి ఉన్నందున మంచి అవకాశము కలదు. రెండవ అయిటము పాటదారు మరొకవ్యక్తి అయినయెడల, గానుగల పాటలఅనంతరము రెండురోజులలో పూర్తి పాట మొత్తము చెల్లించి మిల్లువద్ద డెలివరీ ఇవ్వబడే గానుగలను తీసుకొని వెళ్లవలెను. ప్రతి పాటకు ధరావతు రూ 200/- లు. ఆఖరుపాట ఖాయం అయిన సమయమున ఆదనంగా రూ 300/- కట్టవలెను. పాట షరతులు పాటకాలమందు తెల్పబడును.

ఆ॥ కంట్రాక్టర్లలో భాగస్వాములు - రావుసాహెబ్,
గోపుభామచంద్రశావు & సన్సు.

కంటిపొర డెగాన్సు బిమ్యార్ (రిజిష్టర్డు) వాడిచూడుడు. కంటి పొరకు గ్యారంటీ మందు ఆపరేషనులేకుండ వేనకు వేల మందికి గుణ మిచ్చినది. ప్రపంచమంతట వాడబడుచున్నది. వివరములు పుచితము. ఖరీదు రు. 3/- పోస్టేజి 12 ఆణాలు.

చెవుడు కొంచెముగాని పూర్తిగా గాని వున్నచెవుడు, తదితరబాధలు వారము వారములలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యీమందువల్ల గుణమగును. ఇంటిలో చేసుకొనే మూలికా చికిత్స. మూడిపాళు గుణ మగుచుకు. కోరినవారికి వివరములు పంపబడును.

కుష్టు బొల్లి పాతదైనను, కొత్తదైనను 4 వారములలో ఇంటిపట్ట ప్రపంచ ఖ్యాతిగాంచిన మామూలికా చికిత్సవల్ల గుణపడును. కోరినవారికి వివరములుపంపబడును KAMALA WORKS, Panchpota, Bengal.

క్షేత్ర రత్నాలు! క్రొత్త పోకడ!!
కష్టపడకు బంగారు - కాళ్లజీరపుడు, పొట్టు చేయుటో కష్టము.
ఉంగరములు
ఇవి బంగారు గిల్టుచేసినవి కాళ్ళ లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడి యుంది. గాడి ఖరీదుకి ఎక్కువ గౌరవము.
ఉంగరము 1-కి రూ. 10-0-0.
వి. పి. ఖర్చు రూ. 0-10-0.
టి.సి. నాగలింగప్పకో
280. వాల్‌టాక్సురోడ్.
పి. టి. మద్రాసు.
ఏజంట్లు :- శ్రీ కె. ఎస్. రెడ్డిపెట్టిగారు, గోపుబారి బిల్డింగ్సు, సికింద్రాబాదు.

గాంధీ జోస్యములు
భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవశీకరణి అదృష్ట యంత్రము. రు. 3. జాతకవశీకరణ శేక జాబు వ్రాయుటకాలం వృత్తి శేషపవలెను. హనుమాన్ ఆశ్రమం. తిరుత్తణి. M. S. M.

గంటల పంచాంగం

పార్థివ సం॥ కార్తిక శు॥ పంచమి
1945 సం॥ నవం 10 శనివారం
శ॥ పంచ 10-42 పూపా సా 8-44 వర్జ్యం రా 12-6 మొ 1-46 కు.
శు॥ షష్ఠి నవం 11 ఆదివారం
ఆ॥ మ 11-13 ఉ సా సా 4-18 వర్జ్యం రా 8-48 మొ 10-26 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక శు॥ పంచమి
శనివారము

రవాణా సౌకర్యములు

యుద్ధకారణముగ తీసివేసిన శాఖా రైలుమార్గములను తిరిగి ఏర్పాటు చేయవలసినదిగ పట్టణ వాణిజ్యసంఘములు కోరగ కేంద్ర ప్రభుత్వ రవాణాశాఖ సభ్యులు సర్ ఎడ్వర్డు బెంథాలు "పూర్వ కాలపు ఎద్దుబండి మనస్తత్వమును విసర్జింపవలెన"ని హెచ్చరించిరి. ప్రజలకు ఏది హెచ్చుగ ఉపయోగపడగలదను విషయమె ప్రధానమనియు, మంచి రహదారులుండి, మోటారు సర్వీసు ఉండి ప్రజావసరములు తీర్చ కలిగినపుడు రైల్వేలే కావలయునని పట్టుబట్టరాదనిరి. ఈ శాఖామార్గములు బొత్తుగ గిట్టుబాటు కావనిరి. అందువలన ఈ శాఖామార్గములను పూర్తిగ రద్దు చేసి మోటారు రవాణా ఏర్పాటుచేయ కేంద్రప్రభుత్వము నిశ్చయించుకొనినట్లు తెలిపిరి. ప్రజలు "ఎద్దుబండి మనస్తత్వము"ను వదులుకొనుట సులభమె కాని అధికారులు లాభాపేక్షను వదులుకొనుట మాత్రము దుస్సాధ్యము. సాగుకు నీటిసౌకర్యము తేర్పరుపవలసివచ్చిన ప్రాజెక్టులు లాభదాయకముకావని ప్రయత్నములు విరమించుకొనుచుండిరి. ఇదే విధముగ ఇతర ప్రజోపయోగ కార్యములన్నింటివిషయములోను అధికారులు ప్రవర్తించుచుండిరి. ఈ మనస్తత్వము పూర్తిగ తొలగినగాని ప్రభుత్వమెట్టి ప్రజోపయోగ కార్యమునకును పూనుకొనలేదు. అధికారులు ప్రాథమిక సూత్రములనె విస్మరించి వింతగ ప్రవర్తించుచుండిరి. ప్రజల ఆర్థికస్థితి అభివృద్ధిచెంది జీవితప్రమాణము హెచ్చినగాని, వారి కొనుగోలు శక్తి వృద్ధికాదు. నేడు రవాణా సౌకర్యములు సంతృప్తికరముగ లేనందున, గ్రామములందుఉత్పత్తి యగు సరుకునకు తగిన ధరలు వచ్చుటలేదు. అనేకగ్రామముల కెవ్విధమైన రాకపోకల సౌకర్యములును లేవు. ఆయాప్రాంతముల యభివృద్ధి కిది ప్రబలనిరోధకమని యంగీకరింపక తప్పదు. ఆ ప్రాంతములు ఆర్థికముగ సాంఘికముగ ఎంతో వెనుకబడియున్నవి. అట్టి గ్రామములకు చేయు రవాణా ఏర్పాటులు గిట్టుబాటుగ లేవనుట సమంజసముగ కన్పింపదు.

రాకపోకల సౌకర్యము సరిగ భారతదేశము చాల వెనుకబడియున్నది మొత్తము భారతదేశమునకు 41,000 మైళ్ల రైలుమార్గము మాత్రమెయున్నది. దేశవిస్తీర్ణముతో పోల్చి చూచిన, కేంద్ర రైల్వేబోర్డు తలపెట్టిన 4,000 మైళ్ల కొత్తరైలుమార్గము లను చేర్చి కూడ ఈ మొత్తము చాలా అనంత్యల్పముగ నున్నదనుటకు సందేహము లేదు. ప్రభుత్వమువారి విధానమునకు కేవలము ఆర్థిక సమస్యలె కారణమని తలంచుటకు వీలులేదు. రాజకీయములును కొంతవరకు కారణమని చెప్పవచ్చును. విద్యావిధానమును, దేశభాష నప్రధానముచేయుటకు గల కారణములె రహదారుల నభివృద్ధి చేయుటకును ప్రతిబంధకములైనవి.

సర్ బెంథాలు మోటారు రవాణా ఏర్పాటుల గురించి ప్రత్యేకముగ వివరించిరి. సరుకుల రవాణాకు బస్సులు అంతగ ఉపయోగింపవని వాణిజ్యసంఘముల వారు తెలుపగ, అందుకు తగినట్లుగనే మోటారుల నిర్మాణము జరుగవలెనని సూచించిరి. భారతదేశమున మోటారు ఉత్పత్తి లేదు. తయారుచేయుటకు సౌకర్యములను కలిగింప ప్రభుత్వ మిప్పటికిని, సమాధానపడలేక పోయినది. అంతేగాక దూరప్రాంతములకు మోటారు ప్రయాణము అనుకూలముగాదు. అంత చవుకకూడ కాదు. రైలు రోడ్డుపోటీ ఉన్న ప్రాంతములనె మోటారు రవాణా కంటె రైలురవాణాయే చవుకగా నుంటున్నది. ఇక ఇతరపోటీలు లేక ప్రభుత్వమే పూర్తిగ మోటారు రవాణాపై యాధిపత్యమువహింపకున్న బెంథాల్‌గారు ఆశించుచుండిన చవుక రవాణా సాధ్యముగాదు.

బెంథాల్‌గారు రవాణా సమస్యను సమగ్రముగ చర్చించలేదు. ఆంధ్రజిల్లాలలో ఇటు రైలుమార్గముగాని, అటు మోటారు రవాణా సౌకర్యములుగాని లేక కేవలము కాలువలద్వారానే అందుబాటు కాగల గ్రామములు అనేకములున్నవి. పాతకాలపు రహదారి బోటులె ఇప్పటికిని శరణ్యము. ఇవిన్నీ వేనవిలో అలభ్యము. సంవత్సరము పొడుగున ఇట్టి కాలువలలో నీరుండునట్లు చేయుటయే గాక, ప్రయాణసాధనల కూడ మార్చవలసియున్నది. ఆంధ్రకోస్తా ప్రాంతములలో ముఖ్యరేవు లింతవరకును పునరుద్ధరింపబడలేదు. రాష్ట్రప్రభుత్వ పునర్నిర్మాణ కార్యక్రమమునందును ఇవి యంత ప్రధానముకాలేదు.

అసలె అల్పముగనున్న ఆంధ్రదేశములోని రైలు మార్గమును విస్తరింప చేయుటకు బదులు లోగడ ఉన్న కాకినాడ—కోటిపల్లి రైలుమార్గమును తిరిగి ఏర్పాటుచేయ వీలుగాదని సర్ బెంథాలు ఆంధ్రవాణిజ్యమండలికి చెప్పెను. శాఖామార్గముల విషయమున లాభనష్టములె ప్రధానము కారాదు. పారిశ్రామికముగ, ఆర్థికముగ వెనుకబడియున్న ప్రాంతముల యభివృద్ధికి దోహదము చేయుటకు బదులు ఇట్టి ప్రతిబంధకముల కలిగించుట శోచనీయము. తెనుగుజిల్లాలలో రైలుమార్గములు వేయవలసిన ప్రాంతములనేకము లున్నవి. ప్రభుత్వమువారు యావత్తు రవాణా సమస్యను సమగ్రముగ పరిశీలించి వెంటనె పరిష్కారమునకు పూనుకొనెదరని ఆశించుచున్నాము.

శ్రీ కళావెంకట్రావుగారి కార్యక్రమం

శ్రీ కళా వెంకట్రావుగారు నవంబరు 12 వ తేదీన మద్రాసులో బయలుదేరి 13 వ తేదీ విశాఖపట్నం చేరుతారు. 14 15 తేదీలు దక్షిణ విశాఖ, 16 మొదలు 20 దాకా ఉత్తరవిశాఖ సంచారం చేస్తారు.

ఇద్దరు ప్రభుత్వనాయకులు పట్టుపడ్డారు

చైనాలో ప్రభుత్వసేనల ప్రతిఘటన

చుంకింగ్, నవంబరు 8 దక్షిణహోనన్, ఉత్తరహ్యూపే రాష్ట్రాలలో కొన్ని చోట్ల ప్రభుత్వసేనలు కమ్యూనిస్టులను తోడించివని వార్తలువచ్చినవి. కమ్యూనిస్టులు హ్యూపే రాష్ట్రంలోని టాంఘో, సియాంగియాంగ్, ఫాంచింగ్‌లను ముట్టడించగా, ప్రభుత్వసేనలు ప్రతిఘటించి వారిని వెనుకకు నెట్టివేసినవి. లుంషైరైలు మార్గాన్ని ముట్టడించడానికిగాను 30,000 మంది కమ్యూనిస్టుసైనికులు పశ్చిమషాంటంగ్‌లో కేంద్రీకరింపబడ్డారని ఇంకో వార్తవచ్చింది.

దక్షిణహోనే కమ్యూనిస్టు సేనలు ఇద్దరు ప్రభుత్వసేనా నాయకులను పట్టుకున్నారని పట్టుబడిన వారిలో ఒకడు ఆత్మహత్య చేసుకున్నాడనీ, నేడొక ప్రభుత్వ మిలిటరీ అధికారి వెళ్లడించాడు.

ఈ పట్టుబడిన ఇద్దరు నాయకుల యొక్కయు సేనలు కమ్యునిస్టుల దాడినుంచి వెనకకు తప్పుకొని ఉత్తరులకై నిరీక్షిస్తున్నవని ఆ అధికారి తెలియజేశాడు.

8-వ సేనకు నాయకుడైన కైఘుసుస్ 41 వ సేనకు నాయకుడైన మాఫాపూ ఆ పట్టుబడిన సేనా నాయకులని తరువాత తేలింది; ఆత్మహత్య చేసుకొన్నది మాఫాపూ. చాలమంది సేనా నాయకులూ, అనేకమంది సైనికులూ పట్టుపడ్డారని కమ్యునిస్టులంటున్నారు.

శాంతి ప్రతిపాదనలకు కమ్యునిస్టుల జవాబు

ప్రభుత్వసేనల సంసిద్ధత

చుంకింగ్, నవంబరు 8: యెనన్ కమ్యునిస్టు నాయకుడైన మావో ఎన్ లై కూమింటాంగ్ శాంతి ప్రతిపాదనలకు కమ్యునిస్టుల తరపున సమాధానం తీసుకొచ్చాడు ఉత్తరవైనాలో కమ్యునిస్టుల ప్రాబల్యం ఉన్న అన్ని 'విమోచిత' ప్రదేశాలనుంచి ప్రభుత్వము తన సేనలను ఉపసంహరించుకొన్నట్లయితే శాంతి కంగీకరిస్తామని చౌ అన్నాడు.

పత్రికా ప్రతినిధులకీ విషయం చెబుతూ కమ్యునిస్టులుంపిన ఈ సమాధానం జాతీయాధికారులకు తరువాత తెలియజేస్తానని ప్రస్తుత పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయనీ అన్నాడు. అమెరికాసేనలు జరిపిన వర్యలవిషయమై దర్యాప్తు చేయడానికిగాను ఒక నిష్పాక్షిక విచారణ సంఘాన్ని నియమించవలెనని ప్రతిపాదించ దలచానని కూడా అతడు చెల్లడించాడు.

అక్టోబరుమాసం ప్రారంభంలో కమ్యునిస్టులకూ ప్రభుత్వానికీ జరుగబడిన సంప్రదింపులు జరుగుతూ ఉన్నపుడే చాంగ్ కైషేక్ ఉత్తర మండలాలలోని కమ్యునిస్టులను నిర్మూలించవలసినదని స్థానిక సేనా నాయకులకు ఉత్తరువులు జారీచేశాడనిన్నీ, తనకు చేజిక్కిన కొన్ని డాక్యుమెంట్లవల్ల ఈ విషయం నిశ్శంకగా నిరూపించవచ్చునని, చౌఎన్ లై ప్రకటించాడు.

చాంగ్ కైషేక్ సేనలు పెద్ద ఎత్తున దాడిచెయ్యడానికి సంసిద్ధమౌతున్నాయనీ 70 దళాలు హోనన్ రాష్ట్రాన్నీ, 20 దళాలు హోపై రాష్ట్రాన్నీ చుట్టివేసినవనీ, ఒక కమ్యునిస్టు అధికారి చెబుతున్నాడు.

రష్యన్లు మంచూరియాలోని హులుటావో, యింకో రేవుపట్టణాలను చైనా కమ్యునిస్టులకు వదిలివేసి, తమ సేనలను ఆ రెండు ప్రదేశాలనుంచి ఉపసంహరించుకున్నారు.

విలియం జాయిస్‌కు మరణశిక్ష ఖాయం

లండన్, నవంబరు 7 · యుద్ధకాలమందు జర్మనీనుంచి రేడియోలో బ్రిటనుకు ఆంగ్లమున ప్రసారం గావించిన విలియం జాయిస్ తనకు విధింపబడిన మరణశిక్షను రద్దు చేయాలని దాఖలుచేసిన అపీలు యీవారం తోసివేయబడెను. చదవటానికి 25 నిమిషములు మాత్రమే పట్టిన తీర్పువల్ల జాయిస్‌గతి తేలిపోయింది.

"అపీలు నిరాకరింపబడెను." అనే మాటలు వినగానే జాయిస్ బుద్ధిపూర్వకంగా నవ్వి కోర్టులో నుంచిన ఒక స్త్రీ హితుని చూచి తలపూపి సరాసరి కోర్టునుంచి ధైర్యంగా బయటికి వెళ్లిపోయాడు.

రాజకీయబాధితుల కుటుంబాలకు సహాయము

రాజేంద్రునికి 1 లక్ష 18 వేలు లభించెను

పాట్నా నవంబరు 5: "ఘాటానాగపూరులో సర్వటించిన సమయమున దుస్థితిలోనున్న రాజకీయ బాధితుల కుటుంబములకు సహాయార్థము డా॥ రాజేంద్రప్రసాదుగారికి రూ 1,17,999-7-6 లభించెను.' అని కాంగ్రెసు కార్యాలయమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రె.)

"ఆంధ్రపత్రిక" నిధి

ఇంతవరకూ వసూళ్లు-- రు. 16,774-6-0

తుపాను బాధితులకు సహాయము చేయండి

గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి విశాఖపట్నం జిల్లాలు తుపానువలన నష్టపడినవి. ప్రతివారూ తమ శక్తికొద్దీ వెంటనే సహాయము చేయాలి.

తుపానుబాధితుల సహాయనిధిని 'ఆంధ్రపత్రిక' ఏర్పరచినది.

ఈ నిధికివచ్చిన మొత్తములు కేంద్రసంఘమునకు పంపబడును.

విరాళములు పంపువారు "తుపాను బాధితుల సహాయనిధి" అని ఆంధ్రపత్రిక కార్యాలయం, రంబుచెట్టివీధి మద్రాసుకు మనియార్డరుద్వారాగాని చెక్కుద్వారాగాని పంపవచ్చును.

నవంబరు 9 వ తేదీ వచ్చిన మొత్తములు:

8 వ తారీఖువచ్చిన మనియార్డర్లు, ఇతరవసూళ్లు	రు. 139-12-0
ఎ. సత్యనారాయణమూర్తిగారు, (విశాఖపట్నం) పంపినది.	155-0-0
అరువంకాడు (నీలగిరి) కాఫీటు ఫ్యాక్టరీ డి. ఎస్. శాస్త్రిగారు వారి మిత్రులు వసూలుచేసినది మొత్తం	150-0-0
శ్రీ పి. రామమోహనరావుగారు, కాకినాడనుండి పంపినది	72-0-0
శ్రీ యం. వి. పద్మనాభరావుగారిద్వారా ఎం. ఎస్. ఎం. రైల్వే టెలిగ్రాఫ్ ట్రెయినింగ్ స్కూల్ స్టాఫ్	35-0-0
శ్రీ దాస్టి గంగిరెడ్డిగారు ముక్కావారిపల్లె	25-0-0
పైవారివల్ల యితరవసూళ్లు	55-0-0
డా॥ నాగా వెంకటసుబ్బారెడ్డిగారు, కోనయ్యగారిపల్లె	25-0-0
ఇనుగంటివారిపేట శ్రీపాద జోగి సోమయాజులుగారిద్వారావసూళ్లు	83-4-0
మొత్తం రు.	746-0-0
కేంద్రసంఘకార్యదర్శి సూచనలనుసరించి జిల్లాసంఘాలకు పంపినది	3,300-0-0
మావద్ద నిలవఉన్న మొత్తం	13474-6-0
మొత్తం రు.	16,774-6-0

8 వ తేదీవచ్చిన మణియార్డర్లు యితరవసూళ్లు 123-12-0

శ్రీ వి. రంగారావుగారు బి. ఎ కడ్లిగి రు. 2; యస్. నారాయణ సుప్తగారు తిరుపతి 1, యస్. వేణుగోపాలసుప్తగారు 1, చింతపల్లి ఆంధ్రులు, యం. కే. బేగ్‌గారి ద్వారా 30, బి. వెంకటేశ్వర్లు చౌదరిగారు (తిమ్మసముద్రం) 5, ఆలపాటి పిచ్చెయ్యగారు(నాయుడువారిపాలెం) 3, కె. వెంకటమునుస్వామినాయుడు & జి. శేషయ్యగార్లు చిత్తూరు 5, యస్. వి. ఓ. కాలేజి విద్యార్థులు (తిరుపతి) 10, ఫైర్ స్టేషను నెం. 1 బి. వాచ్ (రాజమండి) 2 12, బి. నరసింహంగారు (శృంగవరపుకోట) 1, శ్రీ కాళోశెపు వెంకటరమణగారు శృంగవరపుకోట 1, ఓగేటి సత్యవతమ్మగారు కొత్త అగ్రహారం 5, చివుకుల లక్ష్మమ్మగారు విశాఖపట్నం 1, కె. ప్రసాదంగారు హిందూపురం 1, బుద్దరపు శేషయ్య, వెంకటసుబ్బయ్య & సన్సు పుల్లంపేట 10, ఎ. వెంకటసుబ్బయ్యగారు ప్రొద్దుటూరు 1, వెంకిసేని చిలకమ్మగారు ఏలూరు 2, వెంకిసేని పువ్వతమ్మగారు ఏలూరు 3, తలసిల కాశీ విశ్వనాథ అన్నపూర్ణ వరప్రసాద దేవిగారు ఏలూరు 10, తలసిల వేసుంట పార్వతీశ్వరమ్మ జమీందారిణిగారు ఏలూరు 10, తిరుమణిశెట్టి వెంకటసుబ్బయ్యగారు జరుజుల వారిపాలెం 1, ఘనుకుట్ల లక్ష్మీరసింహారావుగారు జరుజులవారిపాలెం 1, బైసాని శ్రీ రాములుశెట్టి & ఆంజనేయులుశెట్టిగార్లు మద్రాసు 2, గుంటూరు డిస్ట్రిక్టు కోఆపరేటివ్ సెంట్రల్ బాంకు, ఉద్యోగులు తెనాలి 10, శ్రీ కే. సంజీవకామన్‌గారు మద్రాసు 3, సి. కృష్ణమూర్తిగారు మద్రాసు 1, సీ. రామమూర్తిగార్లు. 1, సయ్యద్‌నూర్ సాహెబుగారు మదరాసు 10-0-0, కోటవెంకటరమణయ్య బద్ద నరసింహయ్యగార్లు } 5-0-0, యస్. కుత్తాలంగారు 1-0-0

శ్రీ ఎ.సత్యనారాయణమూర్తిగారు (విశాఖపట్నం) పంపినది రు. 155.

శ్రీయుతులు చింతకాయల కోదండరావు నాయుడుగారు ఘనస్వామి విశాఖపట్నం రు. 20, ఏ. నాగరాజు అండ్ బ్రదర్స్ 10, యమ్. యస్. సన్యాశెయ్యగారు 10, వున్నవ వెంకటరామారావుగారు అడ్వొకేటు విశాఖపట్నం 5, కొ. రామమూర్తిగారు అడ్వొకేటు 5, ఎస్. ఎస్. త్యాగరాజ శాస్త్రిగారు అడ్వొకేటు 5, చేబోలు వెంకట సోమయాజులుగారు వకీలు 5, కలగర్ల సూర్యనారాయణగారు విశాఖపట్నం 5, కంబెల్ల రామబ్రహ్మంగారు 5, సి. హెచ్. గణేశ్వరరావుగారు 5, కొల్లూరు వీరభద్రరావుగారు 5, ఏ. దేవాజీరావుగారు (కోమలవిలాస్) విశాఖపట్నం 5, సిల్కు ఎంపోరియమ్ 5, ఎ. సత్యనారాయణమూర్తి (ఆంధ్రపత్రిక ప్రతినిధి) విశాఖపట్నం, రు. 5, యస్. పూర్ణానూల్ సన్స్ 5, శ్రీ పి. యస్. రాజగోపాల్ (ఫోటోగ్రాఫర్) 5, శ్రీ అద్దంకి లక్ష్మీనారాయణగారు 5, ఆంధ్రబ్రాహ్మణ భోజనహోటలు ప్రొప్రయిటరుగారు 5, శ్రీ బొడ్డు కామయ్యగారు క్లాత్ మర్చెంటు 5, శ్రీ ఉపాధ్యాయుల సత్యనారాయణగారు డి. ఇ. ఒ 5, శ్రీమతి తెన్నేటి వెంకటరమణమ్మగారు 5, నీలం అండ్ కంపెనీ 3, ఆర్. వి. వెరుమాల్లయ్యగారు (క్లాత్ మర్చెంటు) 2, ఆర్య సోమయాజుల సూర్యనారాయణ చేనులుగారు (స్లీడరు గుమాస్తా) 2, శ్రీ రామాప్రెస్ ప్రొప్రయిటరు 2, దయాల్ బాగ్ స్టోర్సు లిమిటెడ్ 2, శ్రీ వేపాలక్ష్మీ నరసింహంగారు (అడ్వొకేటు) 2, శ్రీ డి. లక్ష్మణమూర్తి (విశ్వేశ్వర కాఫీవర్క్సు) 2, శ్రీ దొడ్డి మాణిక్యం (క్లాత్ మర్చెంటు) 2, సబ్బవరపు కొండలరావు (జెంట్సు టైలరు 2, కర్రి సూర్యనారాయణ (టీచర్) విశాఖపట్నం. 1, రాపాక తిరుపతిరాజు 1, నూలు వెంకట్రామయ్య(క్లాత్ మర్చెంటు) 1, కందుల నీలకంఠం సుప్త 1, రాజా శిల్కుస్టోర్సు ప్రొప్రయిటరు 1, శ్రీ బొమ్మూరి రామమూర్తి 1, లుక్-అప్-సాప్ ప్రొప్రయిటరు 1, శ్రీ పురాస్ల నారాయణమూర్తి 1, శ్రీ జి. సి హెచ్. సుబ్బారావు 1, శ్రీ వర్కలంక నరసింహారావు 1, సోర్నపూడి ఆదెయ్యగారు (క్లాత్ మర్చెంటు) 1, అబ్దుల్ దాదాగారు (క్లాత్ టు) 1, మెండు సన్యాశయ్య (క్లాత్ మర్చెంటు) 1, శ్రీ ఒకిరంటి నరుమూర్తి (జెంటుటైలరు) 1.

వెంకటగిరి టవున్ కాంగ్రెసు సంఘమువారు ఎం. తిరువేంగడ నాయుడుగారిద్వారా 8 వ తేదీ మణియార్డరు పంపిన 200-0-0 రూపాయల వివరాలు.

కె. యల్. నారాయణరావు రు. 25, పి. వెంకటస్వామిరెడ్డి 25, యం. తిరువేంగడం నాయుడు 10, పి. వెంగల్రాయ నాయుడు 10, వంటరంగన్న 10, కె. ఆర్. చంద్రన్ 10, ఆర్. ఎస్. & పి. సుబ్బరామయ్య 6, బాడిచర్ల చిన్న ఈశ్వరయ్య 5, యూ. పద్మనాభయ్య 5, చిరువల్ల జయరామయ్య 5, ఏ. గోవింద స్వామి నాయుడు 5, సి. మోహన్ దాస్ 5, వాకూరు పొన్నప్పరెడ్డి 5, బలమూరు రాఘయ్య నాయుడు 5, పాపానాయుడు & నారాయణస్వామి 5, పోబాకు నారాయణస్వామి 5, బోగాచెంచురామయ్య 5, బద్రి మునయ్యశెట్టి 5, ఆణెం బాలయ్యశెట్టి 5, సి. వేణుగోపాలు 4, ర్యాలీ వెంకటసుబ్బయ్య 4, యే. యస్. యం. వి. బి. ఈశ్వరయ్య 20, మావిడిపూడి రామసుబ్బయ్య 2, కావేరి పాక్కం గోవిందు ముదలి 2, ఆవుల శేషయ్య 2, డి. సరస్వతమ్మ 2, ఆర్కాడు రాజగోపాలు ముదలి 2, రాజా పాపయ్యశెట్టి 2, డాక్టర్ పి. వెంకటసుబ్బయ్య 2. కె. యస్. జయరామయ్య ముదలిగార్లు 2,

అరువన్‌కాడు (నీలగిరి) కాఫీ యిటు ఫ్యాక్టరీ శ్రీ డి. యస్. శాస్త్రిగారు వారిమిత్రులు వసూలు మొత్తం రూ. 150/-

మెస్సర్సు ఏ. యమ్. ప్రతివేదీ, డి. యస్. శాస్త్రి, టి. కె. నాయర్, సి. ఆర్. సుబ్రహ్మణ్యమ్, వి. యల్. నారాయణ్, యస్. కృష్ణమూర్తి, కె. యస్. నాయర్, జె. యస్. మీనాక్షి, యన్. కృష్ణమూర్తి, టి. కృష్ణారావు, కె. ఆర్. శిష్టా, సి. పి. కె. మీనన్, పి. సోమసుందరమ్, పి. యస్. సుందరమ్, హెచ్. వి. భాస్కరరావు, యమ్. యస్. కె. మీనన్, యమ్. టి. అయ్యంగారు, యమ్. డి. కోల్, సి. సి. నటరాజన్, కె. యాదవరావు, ఆర్. మాంటాగ్మరీ, జె. మారెల్, యమ్. వి. ప్రభు, యస్. రాజగోపాల్, కె. యస్. క్రైహాన్, జె. వాటర్సు, ఇ. యమ్. అప్పుకుట్టన్, వి ఆడ్కాక్, జె. పార్థ, యల్. యమ్. పోతన్, టి. యస్. సుబ్రహ్మణ్యమ్, టి. రామస్వామి, ఆర్. అప్పారావు, ఆర్. శ్రీనివాసన్, పి. నాగస్వామి, కె. యస్. నాయర్, పి. యస్. సుబ్రహ్మణ్యమ్, యమ్. రాజ్ పాల్, ఎ. సి. పిళ్ల, యన్. శ్రీనివాసన్, ఎ. డబ్ల్యు. కైట్, డి. సంతానమ్, డబ్ల్యు. జె. జోన్సు, యల్. విలియమ్సు, ఇ. డుగ్వీడ్, డాక్టరు వి. సుబ్రహ్మణ్యమ్‌గార్లు.

బటేవియాలో యుద్ధ ప్రజ్వలన

(1-వ పేజీ తరువాయి)

బ్రిటిషు సేనలు సురాబాయా రేవులోను, తంగర ప్రావ్య జావా రేవులోను త్వరలోనే ప్రవేశించ బోతున్నవని బ్రిటిషు ఇండియన్ దళాధిపతి మేజర్ జనరల్ హూవ్గ్ సురాబాయా గవర్నర్ 'సోర్నోకు ఒక అంత్య సందేశం ద్వారా తెలియజేశాడు.

ఇండోనీసియులు రహస్య రేడియో స్టేషనునుంచి ఇలా బ్రాడ్‌కాస్టు చేశారు. "ఆస్ట్రేలియా నుంచి వస్తున్న బ్రిటిషు సైనికులు బటేవియా, టిమోర్లలో దిగబోతున్నవి. ఇండోనీసియులు వీరిని దిగకుండా చేయాలి."

సచ్చిసేనలు దిగినవనీ, పైరేడియో ప్రకటన అసత్యమనీ బ్రాడ్‌కాస్టు చేయవలసిందని మేజర్ జనరల్ మాన్‌సర్గు సోర్నోకు ఉత్తర్వుచేశాడు. ఐతేసోర్నో ఇప్పటివరకూ ఆ ప్రకటనను చేయలేదు.

అంత్యసందేశ పాఠం

గవర్నర్ సోర్నోకు మేజర్ జనరల్ పంపిన అంత్యసందేశ పాఠం:

"సురాబాయాను లూటీదార్లు, దొంగిలదార్లు పట్టుకున్నారు. పూర్తిగా ఆయుధాలు ధరించిన ప్రజాసమూహమే ఈపని చేసింది. సాధారణ ప్రజాజీవితం స్తంభించిపోయింది. ఎవరి ఆస్తికీ భద్రత అనేది లేదు. విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న ఈ మూకను నిరాయుధం చేయవలసిందని మిత్రసేనాని సర్ క్రిస్టిసన్ ఉత్తరువు చేశాడు. సాధ్యమైనంత త్వరలో మామూలు పరిస్థితులు ఏర్పడేటట్లు చేయడమే నా ఉద్దేశం. మిత్రసేనలు సురాబాయానగరంలోనూ, నగర పరిసరాలలోనూ ప్రవేశించ బోతున్నవని ముందుగానే చెబుతున్నాను. మనం త్వరలో కలుసుకుని మీపు ఎంత మంది పోలీసులు వుండవలసిందీ నిర్ణయిద్దాము."

ఈ లేఖ అందిన తర్వాత నలుగురు ఇండోనీసియన్ నాయకులు (వీరిలో ఒక కమ్యూనిస్టు ప్రతినిధీ వున్నాడు.) ఇండోనీసియులు తమ ఆయుధాలను బ్రిటిషువారి పరం చేయకూడదని రేడియోలో ఉద్బోధించారు.

ఇండోనీసియులు కొందరు చిన్నతుపాకులు ధరించి సురాబాయా విమానాశ్రయ సమీపంలోకి జొరబడి బ్రిటిషు భవనాలను ఆక్రమించారు.

బటేవియా సంఘర్షణ

బటేవియాలో భారతీయ సేనలకూ ఇండోనీసియనులకూ సంఘర్షణ జరిగినట్లు అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలుపుతున్నది.

బటేవియా పోలిమేర్లలవున్న ఒక నిర్బంధ శిబిరంపై 1000 మంది ఇండోనీసియులు ముట్టడిసాగించగా ఈ సంఘర్షణ ప్రారంభమైంది ఇద్దరు భారతీయ సైనికులు గాయపడ్డారు.

బటేవియా మార్కెట్లలో దచ్చివారిపై బహిష్కరణోద్యమం సాగుతున్నది.

సాయుధ ఇండోనీసియన్

అనుభవంగల ఈ చేతికి

అతి ఆధునిక గణితం తెలుసు

కలహ + అసూయ = ఉక్కు

డేరాదూన్‌లోని ఫారెస్ట్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు కనిపెట్టినది. ఇండియా ప్రభుత్వము విశేషముగా ఉపయోగిస్తున్నట్టిది.

అసూయ

సోల్ డిస్ట్రిబ్యూటర్లు,
శ్రీనివాస్ జనరల్ ట్రేడింగు కంపెనీ,
158, థ్రాడ్వే, మద్రాస్.
సోల్ ఏజెంట్స్ అండ్ మాన్యుఫ్యాక్చరర్స్
సెంచురీ ఫుడ్ ఇండస్ట్రీస్ కంపెనీ,
బెంగుళూరు ASKU K 4 TG

6 SHOT REVOLVERS
NO LICENCE REQUIRED
AUTOMATIC REPEATER

6 గుండ్ల రివాల్వర్లు

లైసెన్సు లేదు, ఆటోమాటిక్ రిపీటర్

దొంగలు, క్రూరమృగాలను బెదిరించే ఆటోమటిక్ రిపీటరు. ఆరుగుళ్ల ప్రేల్చి, నిజమైన రివాల్వరంత శబ్దంయిచ్చును. నిప్పురవ్వలుగూడ లేచును. క్రూరమృగాలు పక్షులను బెదిరింపవచ్చును. లైసెన్సు అవసరం లేదు. ఖరీదు నెం. 7777 రు 6-8; 35 గుండ్లు వుచితము. నెం. 8888 రు 7-13 లు 45 గుండ్లు ఉచితము నెం. 9999 రు 8-12; 55 గుండ్లు ఉచితము. ఆయిల్ రు 1-4 అదనము. పోస్టేజీవేరు. పైన తెలిపినవి యిద్దముందు ధరలు. 5 (2-57)
ALLIED TRADERS LTD., (A P) LAHORE

ఒక అద్భుత సృష్టి

మ్యాజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాలలో జయం పొందుతారు. దుష్ట గ్రహముల బాధవుండదు. దీనివల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, వ్యాజ్యము, వుద్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడిచూచి దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడుడు.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE

ఆరోగ్యముగా నుండుటకు కొవ్వునియ మములు

క్షమించండి— అంతశ్శుచి అన్నింటికన్నా ముఖ్యమైనది!



లాభపడుటకును, ఆరోగ్యమునకును
ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్ట్
ప్రయోజనకరమైనది

భారతమహిళా సహాయక దళంలో ఎందుకు చేరినావు?

చూడు, నేను ఇంటిలో వుండగా, నా కాలాన్ని సోమరితనంగా వెళ్ళబుచ్చుతూ, నా చదువును వృథా చేసుకుంటున్నానని అనిపించింది. నేను ఎప్పుడు ఇష్టపడితే అప్పుడు నా జీవనం పెట్టుబడులేకుండా సంపాదించగలిగి పొదాలనుకున్నాను. అందుచే. భారత మహిళా సహాయక దళం (డబ్లు. ఏ. సి. ఐ) లో చేరినాను

రాణి, అయితే నేనుకూడ చేరాలంటావా?

నా అభిప్రాయం ప్రకారం ఎంతమంది యువకులు ఈ మహిళాదళంలో చేరితే ఇండియా భవిష్యత్తు అంతగా

అంతమంచిది త్వరలో స్త్రీలకు చాలా వుద్యోగాలు లభించగలవు అంటే. ఆఫీసు పనులను చాకచక్యంగా ఈ నాడు ఏ విధంగా చెయ్యాలో జ్ఞానం సంపాదించినవాడు మాత్రమే ఈ దేశంయొక్క పారిశ్రామిక రంగంలో, సాంఘిక రంగంలో గౌరవమైన స్థానాన్ని ఆక్రమించగలరు.

అయితే నేను ఎలాగు చేరడం?

సోదరీ, నీకు నేను సహాయపడుదాను. నే చెప్పేది విను. ఈ విషయం గురించి శ్రద్ధగా యోచించు. నీ తల్లిదండ్రులతో సంప్రదించెయ్యి. వారు అంగీకరించినట్లయితే, మన మిత్రురాలని పుదుచేరి త్రివాటింగు ఆఫీసరు వద్దకు పోవుదాం

* మహిళాసహాయక దళం (ఇండియా) *

అనంతరం ప్రాథమిక శిక్షణ పూర్తి అయినదనగా నీవు మహిళా సహాయక దళం (ఇండియా) లో చేరింది. ఆమె యిప్పుడు ఆఫీస్ క్లర్క్ సెక్షన్‌లో ముఖ్యమైన వుద్యోగాన్ని చేస్తున్నది. ఆమె ఇప్పుడు ఆ వుద్యోగంలో పరిపూర్ణంగా నిలుచుంది. ఆమె ఇప్పుడు ఆ వుద్యోగంలో పెద్దలమరుంచిని అనుభవిస్తున్నాడు. మీరుకూడ మహిళా సహాయక దళం (ఇండియా) లో చేరవలెననుకుంటే, ఈ క్రింద అడ్రసుకు వ్రాయబడిన పారిశ్రామిక ఆఫీసరుగారి దగ్గర్తు దరఖాస్తు పంపాలి

జనరల్ సర్వీసు వాలంటీర్లకు మాత్రమే యీ వుద్యోగము యిచ్చుట జరుగును.

శ్రీ. టి. ఆర్. ఓ., రజ్లు. ఏ సి. (1) కబ్బన్ రోడ్, బెంగుళూరు.
ఎ. టి ఆర్. ఓ., రజ్లు. ఎ. సి (1) 3/18, మౌంటు రోడ్, మదరాసు.

AAA-431-గెడ

ఆసియా ఖండ పీడితప్రజాసభ

ప్రొఫెసర్ రంగాగారి ప్రకటన

నిడుబ్రోలు, నవంబరు 6 ప్రొఫెసరు యన్. జి. రంగాగారి పిల్లు ప్రకటిస్తున్నారు. ఆసియా ఖండములోని పరపీడితజాతుల మహాసభ, కొరకదానిని ఏర్పాటుచేయవలెనని బర్మావారు కృషిచేస్తున్నారు. ఈ ఉద్యమమును నేనుఆమోదించి అధ్యక్షుని యుమన్నాను. కాంగ్రెసు ప్రెసిడెంటు మౌలానా ఆజాదుగారు ఆ ఉద్యమమును ఇండియాలోకూడా నెలకొల్పుటకు పూనుకొన్నారు.

పశ్చిమమున సూయజుకాల్వ మొదలుకొని తూర్పున కొరియా రాజ్యమువరకు ఆసియాఖండంలోని అన్నిరాజ్యాలవారు యీ ఉద్యమమునకు చేయూతనొసంగుటకు సిద్ధము కావలెను. ప్రపంచ సామ్రాజ్యాధికారమును ధిక్కరించుటకు పూనుకోవలెను. ఇటీవల ఇంగ్లాండులో మాంచెస్టరునగరమందు యావదాఫ్రికాఖండరాజ్యాలసభ జరిగెను. ఇప్పుడు పీడిత ఆసియా జాతుల మహాసభ యొకటి ఏర్పాటు కావలసియున్నది. ఇవిరెండును చేరి సామ్రాజ్యాధికారమును తుదముట్టించుటకు సమర్థమైన సమష్టిబలమును చేకూర్చగలవు. ప్రపంచాధికారముకొరకై తమలోతాము వివాదపడుచు తగవులాడుచున్న పెద్దరాజ్యాల అధికార పీడనమునుండి స్వేచ్ఛపొందుటకు, పీడితరాజ్యాలన్నియు ఏకముకావలెను.

రంగాగారికి నెల్లూరులో నిధి సమర్పణం

నిడుబ్రోలు, నవంబరు 6: భారత జాతీయసైన్య విచారణ డిఫెన్సు కమిటీ కార్యదర్శి యగు అసఫాలీగారికి ప్రొఫెసరు యన్. జి. రంగాగారు నేడు రూ. 100 లు పంపించారు. నెల్లూరులో మూలపేటలోని ఆజాదు యువజన సంఘము సమర్పించిన రూ 58 లు కూడా దానిలో చేరియున్నవి.

నెల్లూరుజిల్లా చేనేత పనివాండ్లు, ప్రొఫెసరు రంగాగారి కొక సన్మాన సభ జరిపి రూ. 116 లు సమర్పించిరి.

ఇటీవల తుఫానువల్ల చేమర్రులు గోల్పోయి నష్టపడిన చేతపనివాండ్లు తిరిగి మగ్గములను కొనుక్కొనే నిమిత్తమై సహాయము చేయుటకు యీ ద్రవ్యము వినియోగించవలసినదని నిర్ణయించారు. సదరు మొత్తమును మదరాసు రాష్ట్ర చేనేతపనివాండ్ల సంఘమునకు రంగాగారు ఇచ్చివేసిరి.

ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికల సందర్భములో విశాఖపట్నంజిల్లాలో కాంగ్రెసు పక్షమున ప్రచారం చేయుటకొరకై ఏర్పడిన కాంగ్రెసు ఎన్నికల నిధికి రంగాగారు రూ. 250 లు పంపించారు.

జి. వి. పున్నయ్యశాస్త్రి రాజీనామా

గుంటూరు, నవంబరు 7: ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపార్టీ కార్యదర్శిగానున్న జి. వి. పున్నయ్యశాస్త్రిగారు తమ పదవికి రాజీనామా యిచ్చుచు యిట్లు ప్రకటించిరి. దేశాభ్యుదయమును కాంక్షించే వారందరు. కాంగ్రెసులోనే చేరి పని చేయవలసియున్నది. కాంగ్రెస్‌తో సంబంధంలేకుండా ఉన్న రాజకీయ పార్టీవారిని కమ్యూనిస్టులను నేను హర్షింపను. వారందరూ కూడా కాంగ్రెసుకు తోడ్పడవలెను. నేను శాసనసభ రంగములలోనికి దిగి కాంగ్రెసు మహాసభ ఘోరకరమైన స్వాతంత్ర్య పోరాటమును సాగింపనున్నది. అట్టి సందర్భములో హిందువుగాని ముసల్మాను గానివారెవ్వరైనప్పుగాని కాంగ్రెసు సాగించెడి పోరాటముతో సంబంధం లేకుండా తొలగి యుండుటకు వీలు గాలేదు.

కమ్యూనిస్టు ప్రచారం

రాజమహేంద్రవరం, నవంబరు 5: ఆంధ్రకమ్యూనిస్టు నాయకులు వుచ్చలపల్లి సుందరయ్యగారు నిన్న ఇక్కడికు వచ్చారు. పోలీసు మైదానములో చింతం సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యక్రమం గురించి దీర్ఘంగా ఉపన్యసించిరి.

చింతం సత్యనారాయణగారు రాష్ట్ర ఎసెంబ్లీకి రాజమహేంద్రవరం నియోజక వర్గంనుంచి పోటీ చేస్తారని ఇ. నారాయణరావుగారు సభలో ప్రకటించిరి

సభామంటపమును కాంగ్రెస్, కమ్యూనిస్టు, లీగ్ జెండాలతో అలంకరించిరి.

పెళ్లి

శ్రీ వేలూరి చిదానందంగారి కుమార్తె వసంత బి. యస్. సి. కిని కొట్టన్ మైలరపు సత్యనారాయణ బి. యం. యస్. కును అక్టోబరు 28 రాత్రి దెజవాడలో పలువురు బంధు మిత్రుల సమక్షమున వివాహము చక్కగా జరిగినది.

హరిజనాభ్యుదయం

ఏలూరుసభలో శ్రీప్రకాశంగారి ఉపన్యాసం

ఏలూరు, నవంబరు 4 నిన్న జరిగిన ఆంధ్రరాష్ట్రీయ హరిజన సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానింపబడినందున శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నిన్న సాయంకాల మిచ్చటకు వచ్చారు. కార్యవర్గ సమావేశం పూర్తియైనందున హరిజన నాయకులందరినీ వెన్నవల్లివారిచేట పాఠశాల భవనమందు పంతులుగారు కలసికొని మాట్లాడినారు. శ్రీ పంతులుగారి రాకకు సంతసం తెల్పుతూ రాష్ట్రీయాదిమాంధ్ర సంఘాధ్యక్షులు శ్రీ రాయుడు గంగయ్యగారు, ఇదివరలో, ఒక్కత్రాటిమీద పనిచేయుచుండిన ఆదిమాంధ్ర సంఘము నేడు అంబేద్కరుగారి దుష్ప్రచారమువలన చీలిక అైనదన్నారు.

శ్రీ ప్రకాశంపంతులుగారు జవాబిస్తూ ఈలా అన్నారు. "మొదటనుండీ బ్రిటిషువారి దేశాన్ని చీలదీసే పరిపాలిస్తున్నారు. ఇదివరలో మహమ్మదీయులను బిన్నాగారి ద్వారా చీలదీశారు. ఈ సారి డాక్టరు అంబేద్కరుగారి ద్వారా భారత దేశములోని హరిజన సంఘాన్ని చీలదీయ ప్రయత్నిస్తున్నారు. స్వకీయ లాభములకు ఆశపడి, పదవుల కాశపడి మన దేశీయులు క్లిష్టసమయములలో దేశ సౌభాగ్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నందునే, మన కింకా స్వరాజ్యం చేకూరలేదు. విదేశ సంచారంచే, స్వాతంత్ర్య వాయువుల పీల్చిన అంబేద్కరువంటి వ్యక్తికూడా, హిందూసంఘమంటే ఎట్టి విధేయాలు లేకుండా, ఒకే సంఘమయ్యేటందుకు, అసలు హరిజనులనే ప్రత్యేక జాతి అనేదిలేకుండా అందరూ ఒకేజాతి అయ్యే ప్రయత్నాలలో కృషి చేయకుండా దేశానర్థదాయకమైన విభాగం అవలంబించి యిదివరకున్న చీలికలను మరింత విస్తృతంచేసి వానిని శాశ్వతంచేసే ప్రయత్నంలో ఉండడం చాలా శోచనీయమైన విషయము. ఆంధ్రదేశంలో హరిజనులుమాత్రం ఈ విషయంలో, ఈ దుష్ప్రచారానికి లోబడకుండా మంచి త్రోవనే వెళ్లుచుండుట ముదావహం. ఈ విషయాన్ని మీ రీనాడు చేసిన తీర్మానాలే పూర్తిగా రుజువుచేస్తున్నాయి. మీలో మంచి మేధావులు, అనుభవశాలురు, సమర్థులు, రాజకీయ పరిజ్ఞాతలుండి మిమ్ములను సరిగా నడిపిస్తున్నారు. మీరు గాంధీజీని ప్రాయోపవేశం తలపెట్టవద్దనీ మేము స్వీయశక్తిచేతనే మా సమస్యలు పరిష్కరించుకొనే శక్తిమంతులమయ్యామని చెప్పడం, మీకు నిజంగా స్వరాజ్యం వచ్చిందన్నమాట. ఇదివరకు మీకే యితరుల సహాయ సంపదలర్పించేవారు. అట్టివారు నేడు పైవిధంగా" చెప్పగల్గడం, అప్పుడే తత్వరలోనే, మీశక్తివలన, మబ్బు వలె విడిపోతుం దనడానికి, నిజమైన సూచన! రాబోయే ఎన్నికలు చాలా ప్రాముఖ్యమైనవి. మార్చిలో దెన్నికలు జరిగి ఏప్రెలులో రాష్ట్రప్రభుత్వం ఏర్పడగానే ప్రతి రాష్ట్రశాసనసభలనుండి ఆయాసభలచే యెన్నుకొనబడిన ఒక్కొకరిని, రాజప్రతినిధి తన కార్యనిర్వాహకవర్గం క్రింద తీసికొంటారు. అంతటితో ప్రభుత్వాను గ్రహంవలన పదవులలో ఉన్న అంబేద్కరు ప్రభృతుల ఉద్యోగము లూడిపోతాయి. ఈ విషయం తథ్యంగా జరుగుతుంది. మనదేశం సంపూర్ణస్వాతంత్ర్యం పొందే తరుణం ఆసన్నమైంది. ఈ తరుణంలో అందరూ ఏకముఖంగా పనిచేసి దేశస్వాతంత్ర్యాన్ని ఆరికట్టవాచేనిమ్న జాతుల ఫెడరేషన్‌వంటి సంస్థల కాండిడేట్లు డిపాజిట్లుకూడా పోయేట్లు వారిని ఓడించాలి. కమ్యూనిస్టులుకూడా మీపల్లెలలో చేరి చాలా విషప్రచారంచేస్తున్నట్లు వింటున్నాను. దేనికీ మీరు తాళియవలదు. వారు వారు తీసికొనిన గోతిలోనే పడుతున్నారు." అనిరి.

శ్రీ తాళ్ళూరి జియ్యరుదాసుగారు పంతులుగారికి కృతజ్ఞత తెల్పుచూ ఫెడరేషన్ వారి "ఊరి వెలుపల మరుగడ-ఉలిపికొట్టు ఎన్నికలు" అనే కార్యక్రమం హరిజనులు కెంతేమాత్రం అంగీకారం కాదన్నారు.

రాష్ట్రీయాదిమాంధ్ర సంఘ కార్యవర్గ సమావేశము

ఏలూరు, నవంబరు 4: నిన్న యిచట శ్రీ రాయుడు గంగయ్యగారి అధ్యక్షతను సమావేశమైన రాష్ట్రీయాదిమాంధ్ర సంఘ కార్యవర్గసభవారు కీ క్రింది తీర్మానాలు కూడా చేశారు.

జిల్లా సంఘములు లేనిచోట జిల్లా సంఘములు స్థాపించి, జిల్లా 1 కి 10 మంచిని, రాష్ట్ర మహాసభ ప్రతినిధులుగా ఎన్నుకొని ఈనెల 20 వ తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపవలసినదని జిల్లా సంఘాలను హెచ్చరిస్తూ, ప. గో. జిల్లా సంఘ నియమావళినే, యితర జిల్లా సంఘాలు అనుసరించడానికి తీర్మానించడమైనది.

రాష్ట్రీయంగా ప్రచారంచేసి జాతిలో చైతన్యం రేకెత్తించుటకై వేతనము లిచ్చి ప్రచారముచేయించుట మొదలగు నిర్మాణ కార్యక్రమమునకు బలము ధనార్జనమునకు ఈ క్రిందివారి నుపసంఘంగా నియమించడమయినది.

1. బి. ఎస్. మూర్తి, 2 వేముల కూర్మయ్య, 3 రాయుడుగంగయ్య, 4. ఎస్. నాగప్ప, 5. కమతం షణ్ముఖం, 6. తాళ్ళూరి జియ్యరుదాసు, 7. గొట్టుముక్కల వంకన్న, 8. వె. కోటిలింగం గార్లు.

అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు బొంబాయిలో నిర్ణయించినప్రకారం కాంగ్రెసు నూతన నియమావళి తయారు చేయు ఉపసంఘానికి పంపించుకోవలసిన వినతిపత్రాన్ని తయారు చేయుటకై క్రింది వారి నుపసంఘముగా నిర్ణయించడమైంది. 1. బి. యస్. మూర్తి, 2 రాయుడు గంగయ్య, 3. యస్. నాగన్న, 4. గొ. వెంకన్న, 5. క. షణ్ముఖంగార్లు.

పాతిపెట్టిన శవం పెళ్లగించబడింది

ఏలూరు పేటపాలెంలో కాయల సుబ్బయ్య అనే 85 సం. యువకుడు చనిపోగా, శ్మశానానికు 50 గజాల దూరంలో ఒక సాసపెట్ట పాతిపెట్టడం అయింది. ఆ యువకుని ఎవరో చంపారని అనుమానించి గ్రామాధికారి యిక్కడి అధికారులకు రిపోర్టు పంపించారు. చీరాల పోలీసు సబిన్‌స్పెక్టరుగారు సర్కారు డాక్టరునూ, సబ్‌మేజస్ట్రేటునూ తీసుకొని యివాళ పేటపాళెం వెళ్లారు. వై అధికారులూ మధ్యవర్తులూ సమక్షంలో సమాధిని తవ్వించారు. శవాన్ని పైకి పెళ్లగించారు. పంచాయితీ జరుపబడింది. హత్యజరిగెనని అనుమానింపబడింది. శవపరీక్ష జరిగింది. పోలీసువారు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఇంతదాకా అరెస్టులు ఏమీ జరుగలేదు.

సైనికులుగా పనిచేసిన వారికి భూములు

ప్రభుత్వ సూచనలకు హనుమారెడ్డి అసమ్మతి

నెల్లూరు, నవంబరు 5: మిలిటరీవారి కొసంగుటకు గాను భూములను తీసికొను బిల్లుకు యిందు మూలమున అసమ్మతి తెలుపుచున్నాను. ఈ విషయమును ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు తెలియవలెను' అని మద్రాసు రాష్ట్ర వ్యవసాయకుల సంఘ కార్యదర్శి శ్రీ జి. హనుమారెడ్డిగారు మాకు తంతివార్త నొసంగుచున్నారు.

పచ్చగడ్డి మోపులవాళ్ల సమ్మె

ఏలూరు, నవంబరు 4. ఏలూరు మునిసిపాలిటీవారు మోపు 1 కి 0-1-0 చొప్పున రుసుము వసూలు చేస్తున్నారనే కారణమున, అందుకు అసమ్మతిగా, ఏలూరులో చుట్టుప్రక్క గ్రామాదుల నుండీ రోజూ పచ్చిగడ్డి మోపులు తీసికొనివచ్చి అమ్ముకునే వారందరూ గత 2 రోజుల నుండీ సమ్మెకట్టి, రావడం మానివేసినందున పట్నములో పాడిపశువులకు పచ్చిమేత లేక చాలా ఇబ్బందిగా ఉంది (స్వ వి)

కాకినాడ నూలు వర్తకునికి శిక్ష

కాకినాడ, నవంబరు 1. కాటన్‌స్టాన్ అండ్ యారన్ కంట్రోలు ఆర్డరును భంగపరచి ప్రవర్తించినందుకుగాను కాకినాడ నూలుబట్టల వర్తకులు శ్రీ పులవర్తి సీతారామమూర్తిగారికి కోర్టులేచేరకు పైరు శిక్ష, వెయ్యిరూపాయలు జరిమానాయు విధించుచు కాకినాడ ఫస్టుక్లాస్ మాజిస్ట్రేటు శ్రీ ఆర్. ఎస్. ప్రకాశరావు నాయుడుగారు నిన్నటిరోజున తీర్పు చెప్పిరి. సీతారామమూర్తిగారిదగ్గర పనిచేసే కొల్లి సూర్యనారాయణగారికి అదేనేరముక్రింద నాలుగుమాసములు కఠినశిక్ష విధింపబడెను.

లైసెన్సు లేకుండా నూల్ అమ్మినందుకు కఠినశిక్షలు

చీరాల, అక్టోబరు 31: చీరాల వాస్తవ్యులు నామార్థ రంగనాయకులు, చీరాల వాస్తవ్యులు ఇత్తంగెట్టి వెంకటేశ్వర్లు అనేవారు లైసెన్సు లేకుండా నూలు అమ్మకరని దేశరక్షణ నిబంధనలకింద వారిపై బాపట్ల అడిషనల్ ఫస్టుక్లాస్ మేజస్ట్రేటుగారివద్ద కేసు తేబడింది. మేజస్ట్రేటుగారు విచారించి, యిక్కడి మజిస్ట్రేటుగారు తీర్పు చెప్పారు. వెంకటేశ్వర్లు అనే ఆయనకు 1 నెలా 15 రోజులు, రంగనాయకులు అనే అతనికి 1 నెలా కఠినశిక్ష విధించబడింది.

ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే



ఏ యిబ్బంది లేకుండ చక్కని ఫోటోలను తీసుకొనేటట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. బాక్సుకెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4

ఫోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

యౌవనశక్తి, ధాతుపుష్టి నిలబెట్టుటకు

25 సంవత్సరముల నుండి అఖండ విఖ్యాతిగాంచిన
డాక్టర్ ఎం. వి. శ్రీ రామాచార్లుగారి
సిద్ధకల్ప మకరధ్వజ S. K. M.
ప్రాక్పశ్చిమ దేశములలో దానికు లందు కిరీటము వంటిది.
మద్రాసు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: శ్రీ హనుమాన్ ట్రేడింగ్ కంపెనీ.
పో. బా. 151—292. యెస్‌ప్లనేడ్, ఎ. టి. మదరాసు.

తామర-గజ్జి-యెగ్జిమా
అన్నిరకముల చర్మవ్యాధులు నయమగుటకు జెరంసు కుట్టర్ వాడుడు. కెమిస్టులదగ్గర దొరకును.
వాకీసులు:
పురాణాదాస్ రాంబోర్‌దాస్ అండ్ సన్సు,
సికింద్రాబాద్ (దక్కన్)

గుడ్డలకు అంటుకొని మరకకాదు.



GERMSKUTTER



జలుబుచేసెనని అనుమానం కలిగితే అది యెక్కువ అయ్యేవరకు వేచియుండవద్దు. వెంటనే ఆ జలుబును అరికట్టండి. టసనాల్ నిరపాయంగాను అమోఘంగాను జలుబును నివారిస్తుందని డాక్టర్లకు తెలుసును. అందువల్ల వారు దీనిని నిస్సందేహంగా సిఫారసు చేస్తారు. టసనాల్ మీకు జలుబు దగ్గు రాకుండ కాపాడుతుంది.

TUSSANOL For COUGHS
MARTIN & HARRIS LTD., CALCUTTA

KALAPI STORES, SWADESHI MARKET, BOMBAY. 'PHONE 33188

ఒరిజినల్
రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు వజ్రాలు రిజిస్టర్డ్
ప్రసిద్ధమైన
చెన్నీస్ వజ్రాలు
అన్ని పట్టణాలలోనూ షరాబువ్యాపారులవద్ద దొరకును
చెన్నిరాధాకృష్ణయ్య & కో పెద్దబజారు తిరుచునాపల్లి

ప్రకృతి సిద్ధమయిన

విరేచనకారి

లిగ్జెన్ సాగా నవిరేచనపుమందులలోకంటె శ్రేష్ఠమైనది. ఎందువల్లనగా, అది కేవలము వనస్పతులు మాత్రమే కలిగినది.

లిగ్జెన్ విరేచనకారకములు పోటాష్టులు, అలోటు, సోనాము, సద్రులేము, కదుపుప్రశమము, తెలనొప్పి, అజీర్తి, ఆకలిలేకపోవుట యివన్నీ విరేచనపుమందులవల్ల కలుగును.

లిగ్జెన్ కొండుసారాలు గానియారుచేయబడినవి. లిగ్జెన్ యాల్కలాయిడ్ ప్రమాణ-లిగ్జెన్-లాక్టోఫాస్ (బిళ్లలు) మీకు నచ్చినదానిని తీసికొనుడు.

LIXEN

మదరాసు రేడియో

నవంబరు 11 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30 సా॥ 6.0 అనంతరం నాగరాజు ఉ॥ 9.0 పిల్లలకార్యక్రమం ఎందరాలు ఎందాలు మ॥ 1.0 వి. ఎ ఆర్ ఆర్కెస్ట్రా మ॥ 2.10 సి. అర్జి తెలుగులో ప్రసంగం. మ॥ 3.0 వి. యస్. మహాదేవన్. సా॥ 4.30 ఆర్. శ్రీనివాసన్. సా॥ 6 30: రా॥ 8.45 వి మువేశ్వరి (ఫిడేలు) సా॥ 6.45. రా॥ 8 0 మీనాక్షి రామచంద్రన్. సా॥ 7.15 యం గజపతి. రా॥ 10 0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40. మ॥ 2.5; సా॥ 7.30 తెలుగులో వార్తలు. సా॥ 6.40 కీర్తన పిళ్ళై (మృదంగ నాదం) సా॥ 7.15 ప్రసంగం వరిసమం

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 9

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎద్దు కోసా గిడ్డంగులు) క్రొత్తరకం మెడినపట్టు రిటా అదిసువెం 76-0-0 77 0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి పెద్దరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్చటాన్నుతో సహా) రు. 175-0-0 ఇంకాయనూనె 38 పౌనుగంధర్వా 1-కి 22 12 9 కొబ్బరి కాయలు (పిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0, రెండోరకం కొరడాచేరి 95-0-0: 115-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లర్ వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంధి 135-0-0 రక్కెర: కొప్పు రు 50-14-10. 51-9 4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గ॥ కు నవరసము 1-కి (బంగారం) 53 12 పెట్టా బంగారు తులం 80-4 వి. వీరువెండి తులము 100-కి (రెడి) 131-10-0 తులం వెండి 1-6-0



మరియు నేను చీట్లాడునపుడు నాచేతికి మలిదముగాను మరియమ్మదువుగాను వీయుచు వలువంటి చీట్లపేకటు కావలెను అందువలనే నేను ఎల్లప్పుడును యునైటెడ్ చీట్లపేకలను కోరెదను

48 రకములయందు ప్యాకు ఒక్కటికి రూ. 0-8-0నుండి రూ 1-8-0 వరకునుదొరకును మీయొక్క లోకల్ షాపుయందు విచారించుడి

రయూరుచేయువారు

యునైటెడ్ ప్లేయింగ్ కార్డు కంపెనీ

11, రత్న స్ట్రీట్ కలకత్తా 3

680

క్షేమంకర సేవ

అది సాటిలేనిది

ఇండియన్ రెడ్ క్రాస్‌వారి క్షేమంకర సేవకు పాటిగలది మరి యేదియు లేదు. దీనికి వున్నంత సాధన సంపదలుగాని, ఇందులో వున్నంతమంది స్వచ్ఛంద సేవకులుగాని మరి యే మానవ కారుణ్య సంస్థయందు కూడ కానము. ఈ సంస్థకు ఇంత సంపద, ఇందరు సేవకులు అవసరము. జబ్బుపడినట్టిగాని, గాయపడినట్టిగాని సైనికులు (వుండే ఆస్పత్రులలో సైనికులకు) తరపున ఉత్తరాలు వ్రాస్తూ, కనిపించని సైనికులకోసం వెదుకుతూ, సైనికులకై గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తూ, భోజనశాలలపై అజమాయిషీచేస్తూ, అమూల్య మగు సేవచేస్తూంది.

మీ ఉదారత్వముపై పూర్తిగా ఆధారపడి, రెడ్ క్రాస్‌వారు చేసే సేవలో ఇది ఒక భాగం మాత్రమే యుద్ధం సమాప్తమైనది కాని, వీరోచితముగా పోరాడి గాయపడినట్టి, జబ్బుపడినట్టి మన సైనికులను ఇండియన్ రెడ్ క్రాస్ అండ్ సెయింట్ జాన్ సంస్థవారు అలక్ష్యము చెయ్యజాలరు మన సైనికులకు సౌకర్యము చేయుటకై పూనుకొనిన రెడ్ క్రాస్‌వారు తమ అసాధారణ నెరవేర్పుటకు మీ సహాయముపై ఆధారపడివున్నారు.

మీరు మన సైనికులకు ఋణపడివున్నారు అది తీర్చుకొనుటయే విరాళము లిచ్చుట. మీ తరపున రెడ్ క్రాస్‌వారు జబ్బుపడిన, గాయపడిన మన సైనికులకు, తిరిగివచ్చుచున్న మన యుద్ధవైదికులకు బహుమతుల నిస్తారు. సౌకర్యములు చేస్తారు. వారికి మీ అభివందనములు తెల్పుటకు రెడ్ క్రాస్‌వారు ప్రతినిధులు.

ఇండియన్ రెడ్‌క్రాస్

సంఘంద్వారా

జ్వరపడిన, గాయపడిన మన సైనికులకై ధారాళముగా విరాళాలు యివ్వండి

AAA-336-TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7, Thambu Chetty Street, G. T. Madras

జిల్లాకు 5 లక్షలు ఇచ్చినచాలదు

కోస్తాజిల్లాలలో తుపాన్ నష్టం గురించి ప్రకాశంగారి ప్రసంగం

మదరాసు, నవంబరు 9 టి. ప్రకాశంగారు, తెన్నేటి విశ్వనాథంగారు, సూర్యనారాయణమూర్తి నష్టపరిహారకేంద్ర సంఘాధ్యక్షుడు కార్యదర్శులు నిన్నటాయిం కాలం గోపులేహాలులో జరిగిన బహిరంగ సభలో ఉపాను నష్టపరిహారములనుతో 13 తీర్మానములు సంధానాంచేసి గూడెనని తెలిపి యేడిచ్చారని సహాయం చేయంగి పనిచేయి, యిందాకా దేశోద్ధరణం కావాలని విరిపి నందాలిస్తూని హెచ్చరించారు వి వి. గిరిగారు అధ్యక్షత వహించిరి.

సుమారువారి వచ్చినవంటనే యీ పూయిలో కమిటీ యేర్పాటుచేసి కొంత డబ్బు వసూలుచేసి మారుమూలగ్రామాలలో నే నులుపేరి, నష్టపరిహారాంత్రాలు చూడ బోతిమనియు, నష్టవివరాలు తెలిసికొలది పత్రికల సహాయంవల్ల, కొందరు పెద్దల కృషివల్ల నష్టాల వసూళ్లు యెక్కువను మన్నవనియు, తెలిపి సహాయం చేసినవారందరికి కృతజ్ఞతి తెలిపిరి.

ప్రభుత్వంవారు ముందు జిల్లాకు రూ 5000 చొప్పున సహాయనిధి యొసంగి, మేము బయలుదేరినాక ఒక రివెన్యూబోర్డు సభ్యుడు పోయి మరిని వివరాలు తెలిపినతరువాత దాన్ని £0000 లకు పెంచిరి. కలిగిన నష్ట మహారమునుబచేఅనియు చాలదు. పంటలు పోవుటేగాక, తిరిగికొన్నేండ్లవరకుపంటకు పీలులేని యిసుక మేటలు కొన్నిచోట్ల పొలాలలో కలవు. మేము పోయినచోట్ల యిండ్లు తిరిగి కట్టుకొనుటకే సహాయం చేసితిమి, ఉప్పెనవలన పొలాలకు కలిగిన నష్టం, తుపానువలన కోనసీమలో తోటలకు కలిగినష్టం వర్ణింప తరంగాదు. "బందరు ఉప్పెన" అని పేరుబడ్డ పూర్వం ఉప్పెన వంటిది యిపుడు కృష్ణాజిల్లా నుండి గోదావరి వరకు వచ్చింది. రామేశ్వరం అనే గ్రామం పూర్తిగ కొట్టుకపోయింది. ప్రజలుమాత్రం చేరువగనున్న యిసుకదిబ్బ నక్కి తప్పించుకొన్నారు. ఇతర గ్రామాలవారి కట్టిడిబ్బలు లేక వరదలో ప్రజలు కూడ కొట్టుకపోయిరి మేము పడవలలో ఆ గ్రామాలు చూడ బోగా తుపాను వచ్చిన 12 రోజులకు, శవాలు తేలుతు కనబడ్డాయి అంటే యిన్ని రోజులవరకు అటు చూచినవారే లేరన్నమాట. తూర్పు గోదావరి జిల్లా వంటి జిల్లాలో ఉద్యోగసిబ్బంది అంత వుండి కూడ ప్రజల గుర్తితి కనుగొన లేకుండుట శోచనీయం. కోతముఖానికి వచ్చిన వంట పొలాలు తెల్లగ అగపడు చున్నవి. చేను పనివుల మేరకు కూడ పనికిరాకు వాటిపట్టు పడిపోయినాయి.

ఇండ్లు తిరిగి కట్టుకొనుటకు పెద్దళ్లు, తాటిమట్టలు చేవు అని బయటనుండి తెప్పించి యివ్వాలి. కొద్దిగనున్న వర్తకులు విశేషంధరలు పుచ్చుకుంటున్నారు. 50,000 తాటాకు, రూ 1000 లకు యిచ్చేగ. చేను కగూలు చేసిన బ్రతుకు పోయినవారికి యివ్వగలంగాని, ప్రభుత్వంవారు కంట్రోలు పద్ధతులలో పరిధిగా చేయాలి. అదివరకున్న బియ్యం అంతా ఉద్యోగులు ఎరుమతికై తీసుకున్నారు. ఇపుడదంట ప్రజలకు బియ్యం గొరకడం లేదు. బస్తా 39 రూపాయల కమ్ముచున్నారు. సర్వం పోయిన పేదప్రజ ఎలాకొంటారు. ప్రభుత్వంవారు మిలిటరీ పద్ధతులు అనుసరించి, అచ్చోటికి ఉరికి సరకు కురిపించాలి. ఇంతవరకు అలాంటిపని ఏమిజరుగలేదు. రివ్యూబోర్డు సభ్యుడు చూచివచ్చినాక, రెండోపంటకు నీరు యిస్తామన్నారు. సంతోషం. అది పక్షపాతం లేకుండా పంచాలి. అవసరంలేనిచోట్ల కంట్రోలు పద్ధతులనుపరించి, యిలాంటి అవసరమయినచోట్ల అవసరించకపోవడం ప్రభుత్వంవారిది లోపం. రుస్వ అనే గ్రామంలో ఒక తాటిదెట్టుపడి యుండకపోతే పని పోయినాడు. అతని గుడిసెలో విత్తంతువు పనిదిగ్గ మిగిలేదు. మేము వారికిదక్కనుపోయి రూ 100 యిచ్చేము. స్థానికులు మరికొంత యిచ్చిరి. ఇట్లే జీవనాధారంలో ఒకడు పనిపోయి, యిడ్డుగుకాళ్లు తెగేయి, వారందరికి గృహసహాయం, వస్త్రసహాయం ప్రభుత్వం లిక్కలు కలిగిస్తే బాగుండేదనిపిస్తున్నది.

ఎన్నికలు: కాంగ్రెసు

ఇలాంటి కష్టసమయంలో సహాయనిధి మేము పోయినాకూడ, ప్రజలు వేలకు వేలు వచ్చి కాంగ్రెసు యెడల అభిమానం చూపిరి. కాంగ్రెసువారు జెయిళ్లనుండి విడుదలయినవారే, ముందుగ గ్రామాలకు పోయి సహాయంచేసిరి. ప్రజలకు కాంగ్రెసుపై అభిమానం హెచ్చింది కాని తగ్గలేదు. ఆంధ్రదేశంలో జమీందారులు 17 సంవత్సరాలు అధికారంవహించి, ఎలక్షన్లు గత ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయినారు. ప్రజలందరు నే వారు కాంగ్రెసులో రాజీపడ్డారు. స్వాతంత్ర్యసిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నామని తెలియజేయబడ్డారు. ఇక కమ్యూనిస్టులు కొందరు కృష్ణాజిల్లాలో మాకు ఎదురుపడ్డారు. ఒక చోట ఒక ముసలిదాని సభలో గొలవేయగా, సభలోనివారితిన్న కొంతారన్నంత ఉద్రేకపరిచిరి. అయినవారు తెలుపకుండా వారంచేసిరి. ఆ బురు వాలీగుకి తెలిసి కాగోలు, పేరు పోయిన మరోగ్రామానికి ముందుగనే వాటిలో వచ్చేరు. ఈ ప్రకారం ఎన్నికలలో ప్రతి సభకువచ్చి తగిలికొనమని వారిని కోరితి. 40 మంది లాటిలకో కొట్టితే ఒక కాంగ్రెసు వాడి గుడివాడ ఆస్పత్రిలో చేర్చబడెను. వానినిచూచి, పోలీసువారికి రిపోర్టు యిచ్చేను. కమ్యూనిస్టులు నిన్న రాష్ట్రస్థానకు అభ్యర్థులను ప్రకటించేరు. కాని వారంతా ఓడిపోతారని నే చెప్పగలను. చెన్నరాష్ట్రి ప్రజాహృదయం నేనెరుంగుదును. తప్పక కాంగ్రెసుకే వోటుచేస్తారు. మదరాసులో అయ్యస్వామి నాథంగారికి ప్రతిగా నిలచిన బొలసుబ్రహ్మణ్యంగారు, యికముందయిన విరమింతురని నేను యింకను ఆశించుచున్నాను.

ఈరీతిగా నష్టసహాయ కార్యంకొరకు సంచారం చేసేము. మధ్య కాంగ్రెసు ప్రచారంకూడ జరిగింది. ఇట్టి పర్యటనులలో మదరాసువారిని యింకను ధనసహాయం చేయుమని కోరుచున్నాను" అని ప్రకాశంగారు తెలిపిరి.

విశ్వనాథంగారు

టి. విశ్వనాథంగారు అనేక రకాల వాహనాలపై ప్రయాణంచేసి, రోజుకి 20 గంటల చొప్పున పనిచేసిన ప్రకాశంగారి ఓర్పు కొనియాడి, తాము చూచిన కష్టనష్ట దృశ్యాలను కండ్లకు కగపడునట్లుగ వర్ణించిరి. తాము పోయిన కొన్ని చోట్లలోనే ప్రజలు తాము ప్రభుత్వమేమో అన్నట్లుగ భావించి, అర్జీలు యిచ్చుకున్నారని, వాటిలో అంచనాల ప్రకారం 29,330 గుడిసెలు పడిపోయినట్లు తెలిసింది ఒకొక్క దానికి కనీసం రూ. 50 నుండి 80 కావాలి. అంటే రూ. 14 లక్షలగును. ప్లాగుమార్కెటు నిశ్శబ్దమయింది. ఈ సమయములో కూడ కలపగల వారు విపరీత ధరలడుగుచున్నారు కొన్ని చోట్ల 23 అడుగుల లోతువేళ్లుల వృక్షాలు కూడ పడిపోయినాయి. తోటల నష్టం వర్ణింప వీలులేనిది. బియ్యంలేక, దీపం లేక, నీరులేక బాధపడుచున్న ప్రజలకి ఏం కావాలో కనుక్కునే బాధ్యతేనా ప్రభుత్వోద్యోగులకు లేనట్లుంది. వారి బాధ్యతవారు నెరవేర్చక పోతే వారుండేమి లేకేమి? ప్రభుత్వంవారు వలె కమిటీలు నియమించి, అక్కర తీరిన తరువాత ఎప్పుడో సహాయంచేయుటం లాభంలేదని, మేము ప్రతిజిల్లాలో జిల్లా సంఘాలు స్థాపించి, బాధ్యతగల పెద్దలు పిన్నలచేత సంటసంట సేసహాయము చేయిస్తున్నాము. అక్కడ వసూలయినదబ్బు అక్కడే ఖర్చుచేస్తారు. లెక్కపంపుతారు కేవలం నిరాధారమయిన వారికే ముందుగా సహాయంచేయ నిశ్చయించితిమి. అని చెప్పి విశ్వనాథంగారు ఆంధ్రపత్రిక ప్రభ వార్తలుకూడ నొక పెట్టి తుపానునిధి వసూళ్లగూర్చి ప్రకటిస్తు తోడ్పడుచున్నందుకు కృతజ్ఞత తెలిపి గుప్పిళ్లతో వచ్చినదబ్బు విరజల్లితేగాని పరిపాగదని నగరవాసులు యింకా ఎక్కువగ తోడ్పడాలని కోరిరి.

గౌ॥ ము. తిరుమలరావుగారు ప్రభుత్వంవారు జపానువారిదాడి లేక కాంగ్రెసు శాసనోల్లంఘనం తిరుగుబాటుల విషయంలో కదిలినంతి చురుకుగా యిలాంటి పనులలో కదలరనియు, ప్రకాశంగారివంటి నిజమయిన ప్రజానాయకులు కార్యదీక్షతో ఒక్కదినంలో అచ్చోటికిపోయి సహాయం చేసినరనియు తెలిపిరి. యుద్ధానంతర పునర్నిర్మాణానికి ప్రత్యేకించిన 80 కోట్లలో కొంత యీ నష్టపరిహారానికి ప్రభుత్వం యివ్వాలనిరి.

బి. జగన్నాథదాసుగారు మదరాసులో పత్రికలు గుజరాతీవారు సహాయంచేసినట్లు యితరులు చేయలేదని నగరం గ్రామాలపై ఆధారపడుచు గనుక గ్రామాలు పునరుద్ధరించే ప్రాచీ నగరవాసులపై గలదనియు సూచించిరి.

వైద్యుల వంకట రమణరావుగారు, ఆంధ్రదేశ తుపాను నష్టానికి సహాయం అ. భా. పత్రికా సంపాదకులు గూడా కృషి చేయుదానికి తగినవివరాలు. సహాయ సంఘంవారు అందజేయాలనిరి.

అధ్యక్షులు తమ ముగింపు ఉపన్యాసమునందు గవర్నరు అడ్వయిజరులు తలో జిల్లాకు లక్షలకొలది ధనం పట్టుకపోయి వచ్చినంతకి సహాయకార్యాలు నడిపించవలసిందని సూచించిరి. సంటూరు నరసింహారావుగారు వందనము లర్పించిరి.

గిండీలోని వారు పెక్నిషియన్సు విద్యార్థులు 116 ప్రకాశంగారికి అందజేసిరి.

కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చాలి

అనంతపురంలో జిల్లావిద్యార్థి కాంగ్రెసు మహాసభలు ఈ 3, 4 లలో జరిగినవి. 3 వ తేదీన ప్రతినిధుల మహాసభకు ఎన్. బి. ఎస్. ప్రసాద్‌గారు అధ్యక్షత వహించారు. డి. సూర్యనారాయణరావుగారు కార్యదర్శి నివేదికను సమర్పించారు.

సాయంత్రం మహాసభ జరిగింది. ఎన్. బి. ఎస్. ప్రసాదరావుగారు పతాకప్రతిష్ఠ జరిపి జాతీయ విప్లవ పంథాను ప్రయోగిస్తున్న విద్యార్థి కాంగ్రెస్, విద్యార్థుల నిజమైన ప్రతినిధి సంస్థఅని ఉద్ఘాటించారు.

శ్రీ అనంతశేషయంగారు సభను ప్రారంభించారు. కాంగ్రెస్ కష్టదినాలలో విద్యార్థి కాంగ్రెస్ ప్రజానీకంలో జాతీయ ప్రబోధం జరిపినందుకు తాము గర్వపడుచున్నామని చెప్పారు.

కె. టి భాష్యంగారు అధ్యక్షత వహించారు. జాతీయ కాంగ్రెసుకు విద్యార్థులండగా నిలిచి జాతీయోద్యమాన్ని బలపరచి స్వాతంత్ర్య దేవత నారాధించవలెనని ఉద్బోధించారు. పట్టాభి, ప్రకాశం, రంగా, కాళేశ్వరరావు, అసఫాలీ, మసానీ, లీలావతీ మున్షి, ఎస్. కె. పాటిల్ గారలు మున్నగువారు పంపిన సందేశాలు చదువబడినవి.

సభవారు భారతజాతీయ సేనను అభినందించారు. కాంగ్రెసు సోషలిస్టుపార్టీ భూర్జుబ్లాసు సంస్థలపై నిషేధాన్ని తొలగించాలి. జయప్రకాశనారాయణ్ మున్నగువారిని వెంటనే విడుదల చేయాలి. రానున్న ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండవిజయాన్ని చేకూర్చాలి. అని తీర్మానించారు. వైజ్ఞానికసభ 4 వ తేదీన అనంతశేషయంగారి అధ్యక్షతను సమావేశమైంది. పప్పూరి రామాచారిగారు సభను ప్రారంభించారు. డాక్టర్ చిలుకూరి నారాయణరావు, ప్రసాదరావు, ఎస్. సుందరాచారి కట్టూరు సుబ్బరావు, నీలం సంజీవరెడ్డిగారలు ఉపన్యసించారు. చిత్రకళా ప్రదర్శనము, తెలుగు కన్నడ నాటక కార్యక్రమమూ జరిగింది. డి. అశ్వత్థప్పగారు అధ్యక్షులుగా డి. సూర్యనారాయణరావుగారు కార్యదర్శిగా కార్యకర్తల ఎన్నికలు జరిగినవి.



టైరులలో ప్రపంచప్రసిద్ధి గాంచిన ట్రేడ్ మార్కు



DK 269 TG

డన్‌లప్ రబ్బర్ కంపెనీ(ఇండియా)లిమిటెడ్.



కొద్ది పాటిభోగములను అనుభవించగల మనిషి జీవనమే సుఖమైనది. ఇవి లేకున్న గృహస్థుని జీవితము నిరర్థకము. రేడియో, టెలిఫోను, పుష్పములు పిల్లలకు ఆటలాడుకొను వస్తువులు. ఇవియే భాగ్యవంతునకును దరిద్రునకును గలవ్యత్యాసము. ఇవియన్నియు యుద్ధానంతరము విశేషములాలభింపగలవు. కాని వీటికన్నిటికి కావలసిన పైకము మీ ఒకనెల జీతములో లేక మూడు నెలలలో కూడ లభింపదు.

కొద్ది మొత్తములను దాచుకొనకలిగేవారు రూ. 5లకు ఒక సర్టిఫికెట్టును కొనవచ్చును లేకఒక్కొక్కటి అ. 4 అ. 8, రూ 1 వంతున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్లును, స్టాంపులును గవర్నమెంటువారిచేనియమింపబడ్డిన అధికారముపొందిన ఏ ఏజెంటువద్దనైన లేక సేవింగ్సు బ్యూరోలలోను పోస్టాఫీసులలోనుదొరకును

కనుకనే, వీటినిమిత్తము ప్రస్తుతము డబ్బు కలిగినవారు చాలమంది ప్రతినెల తప్పకుండ ద్రవ్యమును కూడబెట్టుచున్నారు. అద్దెవిక్రయ పద్ధతిమూలమున వారు ముందునష్టములపాలు కావలసిన అగత్యముండదు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు

★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
★ నూటికి 4½ వంతులు చొప్పున సాధారణ వడ్డీలభించును. దీనిమీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.
★ రెండు సంవత్సరములైనతర్వాత చేరినవడ్డీతో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు)

A 11 197